I.S.I మార్కు పొందినవి
లిలీ బిస్కత్తులు
నిశాయిలు
ఆంధ్రలోని అన్ని
ప్రాంతములోను
స్టాకిస్టులు దొరుకును
లిలి బిస్కట్ కం.
ప్రై. లి॥ కలకత్తా-4
వివరములకు:
ది ప్రేడ్ ప్రొమోటింగ్ కార్పొరేషన్.
విజయవాడ-2.
FOR QUALITY INSIST ON LILY BISCUITS
ఫోన్ నెం. 958 టి.టి. నెం. 350

30 2014

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1113 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 147

ట్రేడ్‌మార్కు NANDI రిజిస్టరీ నెం. 192116.
అసలు బంగారు రేకు కవరింగ్ చేయబడిన ఆభరణములు
"నంది" ఆభరణములు ధరించి
దబ్బుపాడుపుచేయండి
VASHMI NECKLACE
నంది గోల్డు కవరింగ్ వర్క్స్
అలగలపూడి. వా॥ — మచిలీపట్నం. సం॥ కృష్ణా.

శనివారం 29-8-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 పైసలు

File Copy

నాగార్జునసాగర్ ప్రాజెక్టును కేంద్రం తీసుకోదని ఆర్థికమంత్రి స్పష్టీకరణ

కొత్త భారీపథకాలకు మాత్రమే నిర్ణయం వర్తిస్తుందని శ్రీ కృష్ణమాచారి వెల్లడి

ప్రాజెక్టు నిర్మాణవ్యయం పెరిగిందని వ్యాఖ్య: ఇతోధిక ఆర్థిక సహాయానికి హామీ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 28 :

వివిధ రాష్ట్రాలలో కొన్ని భారీ ప్రాజెక్టులను స్వాధీనముచేసుకొని వానిని జాతీయ ప్రాజెక్టులుగా పరిగణించాలనే ప్రతిపాదన భవిష్యత్ ప్రాజెక్టులకుమాత్రమే వర్తిస్తుందని నాగార్జునసాగర్‌లాంటి ప్రస్తుతపు ప్రాజెక్టులకు వర్తించదని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశములో చెప్పారు. అయితే, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇతోధికముగా ఆర్థిక సహాయం పొందతగిందిగా అంగీకరించి, ఈ అదనపు అవసరాలనుగూర్చి తెలుసుకొనే నిమిత్తమే ప్రస్తుతము హైదరాబాద్ వచ్చినట్లు ఆర్థికమంత్రి తెలియజేశారు.

శ్రీ కృష్ణమాచారి ఇంకా ఇలా అన్నారు: "నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు మొదట్లో అనుకున్నఖర్చు పెరిగి ప్రతిఫలంకూడా 4% నుంచి 2½% తగ్గిన విషయాన్ని గమనించవలసివుంది. మొదట అనుకున్న ప్రకారము ప్రాజక్టు పూర్తి అయివుంటే ఈ పాటికి ప్రతిఫలం ఇస్తోవుండేది. అనేక కారణాలవల్ల దురదృష్టవశాత్ అల్లా జరుగలేదు. మరొకసారి వచ్చినప్పుడు నాగార్జునసాగర్ ప్రాజెక్టును సందర్శిస్తాను. నాగార్జునసాగర్ సమీపగ్రామంలోవుంటే విశేషాలు తెలుస్తాయి.

ప్రాజెక్టుల నిర్మాణముగూర్చి జరిగిన దర్యాప్తుద్వారా అనేక సందర్భాలలో వ్యవధి ఎక్కువఅయి ప్రతిఫలం ఆలస్యమైనట్లు తేలింది. నేను 1958లోఆర్థికమంత్రిగావున్నప్పుడుసంకల్పించిన ఉక్కుకర్మాగారం 1958 లేదా1959లో పూర్తిగాలవలసివుండగా మూడు నాలుగు సంవత్సరాలు ఆలస్యంగా ఇటీవలనే పూర్తిఅయింది. అది ప్రతిఫలం ఇవ్వడం అంత ఆలస్యమైంది. నాగార్జునప్రాజెక్టు విషయంలోగూడా 1958 లోనే ప్రతిఫలం తగ్గి ఖర్చు పెరుగుతుందని నిర్మాణము ఆలస్యమౌతుందని చెప్పాను. కాని శీఘ్రపీర్కు శీఘ్రంగా నిర్మించవచ్చని భావించారు. పరిస్థితిని మీరు చూస్తూనేవున్నారు గదా! ఈ ప్రాజెక్టునుండి ప్రతిఫలం లభించడానికి మరో రెండేళ్లు తీసుకుంటుంది. ప్రాజెక్టు ఖర్చుగూడా బాగా పెరిగింది. శీఘ్రంగా జరిపించవచ్చనుకోండి. నాగార్జునసాగర్ ప్రాజెక్టే కాదు భక్రానంగల్ ప్రాజెక్టు విషయంకూడా ఇల్లాగేవుంది."

నాగార్జునసాగర్ ప్రాజక్టుకు ఎప్పుడు ఎంత అదనముగా ఆర్థిక సహాయం లభిస్తుందని అడుగగా కేంద్ర ఆర్థికమంత్రి ఇలా చెప్పారు.

కేంద్రానికి 16 గురు బిడ్డలున్నారనే విషయాన్ని గుర్తుపెంచుకోవాలి. వున్నగంజిని ప్రతి ఒక్కరికీ అందజేయాలి. ఒక్కబిడ్డ అయితే దుక్కలాగా చేయవచ్చు. 16 గురు వున్నప్పుడు అది సాధ్యముగాదు. నాగార్జునసాగర్‌ను శీఘ్రంగా నిర్మించుటకు కావలసిన ధనమును సమకూర్చడము అనవరమని అంగీకరిస్తున్నాను."

శ్రీ కృష్ణమాచారి ఇవాళ ఉదయం నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు అదనపు ఆర్థికసహాయము సమకూర్చుటగూర్చి, వ్యవసాయకార్యక్రమాలకు ఆంధ్ర అవసరాలనుగూర్చి ముఖ్యమంత్రితోను, ఇతర ఉద్యోగులతోను చర్చించుటకు ప్రత్యేక ఐ. ఎ. ఎఫ్. విమానములో ఇక్కడికి వచ్చారు. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. అనంతరామన్, ప్రణాళికల కార్యదర్శి శ్రీ సి. నరసింహం, ఆర్థిక కార్యదర్శి శ్రీ యం. ఎ. అబ్బాసీ, పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ నంబియార్, అదాయంపన్ను శాఖ ఉద్యోగులు విమానాశ్రయంలో కృష్ణమాచారికి స్వాగతము చెప్పారు. ముఖ్యమంత్రి పూలమాలవేసి పుష్పగుచ్ఛమును అందజేశారు. ఆర్థికమంత్రి ముకులితహస్తాలతో స్వాగతము అందుకొని స్వాగతమివ్వ వచ్చిన వారితో కరచాలనము చేశారు.

కేంద్ర ఆర్థికమంత్రి ముఖ్యమంత్రితో కలిసి లేక్‌వ్యూ అతిథి గృహానికి వెళ్లారు.

గౌరవ సలహాదారుడుగా పని చేస్తానన్నా

నాగార్జునసాగర్ ప్రాజక్టుకు తాను ఒకప్పుడు గౌరవ సలహాదారుడుగా పనిచేస్తానన్నట్లు కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచార వెల్లడించారు.

1959 లో కేంద్ర ఆర్థికమంత్రి పదవి నుండి తప్పుకొనగనే అప్పుడు ముఖ్యమంత్రిగా వున్న శ్రీ సంజీవరెడ్డితో నాగార్జున సాగర్ ప్రాజక్టుకుతాను గౌరవ సలహాదారుడుగా పనిచేస్తామని చెప్పినట్లు ఆయన తెలియజేశారు. శ్రీ సంజీవరెడ్డి తమ ఈ కోర్కెను తనూషాగా భావించి వుండవచ్చని సమర్థించారంగా చెప్పారు. ఆంధ్రప్రదేశ్, భారతదేశం ఆర్థిక వ్యవస్థలో నాగార్జునసాగర్ ప్రాజక్టు ప్రాధాన్యము తమకు తెలుసునని శ్రీ కృష్ణమాచారి చెప్పారు.



ఈ నెల 26 వ తేదీన న్యూఢిల్లీలో మూడునాళ్లు జరిగే ఉరుసుకు రాష్ట్రపతి డా. ఎస్. రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం చేశారు. ఆ సందర్భంగా సంప్రదాయానుసారం రాష్ట్రపతికి తలపాగా నలంకరించి గౌరవించారు. ఖ్వాజాఅహమ్మద్‌నిజామీ రాష్ట్రపతికి అభివందనము చేస్తున్నప్పటి చిత్రము.

చైనా నాయకుల దురహంకార ధోరణి

అభివృద్ధినిరోధకుల విజృంభణకు అవకాశమిస్తోందని క్రుశ్చేవ్ విమర్శ

ప్రాగ్, ఆగస్టు 28: సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ రాత్రి ఇక్కడ లక్షమంది హాజరైన ఒకసభలో ఉపన్యసిస్తూ చైనా నాయకుల 'దురహంకార' ధోరణిని, అమెరికా 'సామ్రాజ్యవాదాన్ని నిశితంగా విమర్శించారు.

చైనా నాయకుల ధోరణిగురించి శ్రీ క్రుశ్చేవ్ ఇట్లా అన్నారు: మొదట్లో అదేదో వ్యక్తిగతమైన పొరపాట్లు అవి. అపోహలవి అనుకొన్నాము. కాని రాను రాను అదంతా అగ్రరాజ్య దురహంకార ధోరణి అని స్పష్టమయింది. తమ గొప్పను ప్రతిష్ఠించుకోవేందుకుగా అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేయటానికి, సోషలిస్టువర్గాన్ని ఛేదించటానికి కూడా పీకింగ్ నాయకులు సిద్ధపడుతున్నారు. ప్రతి చిక్కు సమస్యనూ, సోషలిస్టుదేశాల మధ్య విభేదాలు ఆవనమ్మకాలు సృష్టించటానికి వాడుకోవేందుకు ప్రయత్నిస్తున్నారు. మన ఆర్థిక రాజకీయ సహకారాన్ని భగ్నం చేయటానికి వారు సర్వ ప్రయత్నాలూ చేస్తున్నారు.

మరొకచెంప వారు తమ జాతీయ ప్రయోజనాలకు నష్టకరమైనట్లు వుంటే సామ్రాజ్యవాదులతో చేతులు కలపటానికి కూడా వెనుదీయటంలేదు.

ఈ విధమైన వారి ధోరణి సామ్రాజ్యవాదానికి, అంతర్జాతీయ బూర్జువా వర్గానికి కూడా మేలు లాభదాయకంగా వుంది.

వర్గరీత్యా మనకు వ్యతిరేకులైన వారు ఇప్పుడు అనుసరిస్తున్న విధానాలకు ప్రతిపదిక పీకింగ్‌నాయకుల జాతీయ విధానం సోషలిస్టువర్గంలో చీలికనుతెచ్చి ప్రపంచ సోషలిజాన్ని బలహీనపరుస్తుందనే ఆశయ్యే.

చైనావారి ప్రోత్సాహ ప్రాబల్యాలవల్ల కొన్నిదేశాల కమ్యూనిస్టుపార్టీలలో వస్తున్న అంతఃకలహాలు అభివృద్ధి నిరోధకులు కార్మికవర్గాల ప్రయోజనాలకు వ్యతిరేకంగా విజృంభించటానికే తోడ్పడుతున్నాయి.

అమెరికా దురాక్రమణ కార్యకలాపాలూ, దక్షిణ వియత్నామ్ సైనిక ముఠా చర్యలూ 'మరుకెక్కి'టానికి చైనావారి ధోరణే కారణం.

చైనా నాయకుల విచ్ఛిన్న వైఖరికి వ్యతిరేకంగా మనం కలిసిమెలిసి ఉండటం అవసరమనేది బాగా గ్రహించి, సమైక్యతా సఖ్యతలు నిలుపుకొనటానికి కృషి చేయాలి.

అంతకుముందు చెకోస్లొవాకియా అధ్యక్షుడు, కమ్యూనిస్టుపార్టీ నాయకుడు అయిన ఆంటోనిన్ నోవోత్నీ సోషలిస్టుదేశాల సఖ్యతే ప్రధానంగా తాము వ్యవహరిస్తామన్నారు. కమ్యూనిస్టుదేశాలకు రష్యా నిర్దేశించిన కార్యవిధానాన్ని అంగీకరిస్తామన్నారు. (దీని ప్రకారం అర్థికరంగంలో ఒక్కొక్క దేశానికి ఒక్కొక్కటని నిర్దేశించబడింది.)

అమెరికా సామ్రాజ్యవాదాన్ని గురించి ప్రస్తావిస్తూ శ్రీ క్రుశ్చేవ్ క్యూబా, కాంగో, వియత్నాములను ఉదహరించారు. అన్ని దేశాలనూ అదుపులో వుంచాలనే ధోరణి పోవాలనీ, స్వీయ భవితవ్యాన్ని స్వతంత్రంగా నిర్ణయించుకొనే హక్కు అన్నిదేశాలకు వుండాలనీ, అట్టి హక్కుకు భంగం కలిగించవలసివచ్చినప్పుడు తీవ్ర ప్రతిఘటన ఎదురవుతుందనీ ఆయన హెచ్చరించారు.

మరొక మ్యూనిచ్‌వస్తుందని కలలుకనటం మానాలని, తూర్పు జర్మనీని గుర్తించని నిష్ఫల విధానాన్ని విడనాడాలనీ పశ్చిమ జర్మనీ వారికి ఆయన సలహా ఇచ్చారు.

కారును కుక్క నడిపినప్పుడు...

పాల్‌సింగ్ (డెన్మార్క్), ఆగస్టు 28: కారును కుక్క నడిపినప్పుడు ఏమౌతుందో విన్న ఈ పట్టణంలో జరిగిన ఒక సంఘటనవల్ల తేలింది.

ఒక ఆవిడ తన కుక్కతో కారులో బయలుదేరబోతున్నది. కుక్కను వెనక సీటులో పెట్టాలని ఆవిడ యోచన. అంతలో ఆ కుక్క ఆ సీటులో వ్యత్యస్తంగా నిలబడి ప్రక్కభాగాన్నికదిలించడంలో, దాన్ని సీటుకు కట్టివుంచుదామనుకున్న తోలుపట్టా తగులుకొని ఇంజన్ "స్టార్ట్" అయింది.

అప్పుడు కారు యజమానురాలు అందులోపోవుంది. ఆవిడ కారును ఆపేలోపుగా, అది బయలుదేరడం, రోడ్డుమీదపోతున్న న్యూటర్‌తో ఢీకొనడం, ఆ న్యూటర్‌మీదవున్నవనిషి పిల్లి మొగ్గవేసినట్లు క్రిందపడటం—అన్నీ జరిగిపోయాయి.

రష్యానుంచి మిగ్‌లు, యుద్ధనౌకలు సమ్మైరైన్లు సేకరించే ప్రయత్నం

భారత్ సంకల్పంపై శ్రీ చవాన్ ప్రకటన : సర్వసేనాని చౌదరితో కలసి రక్షణమంత్రి మాస్కో యాత్ర

న్యూఢిల్లీ, ఆగస్టు 28: రష్యా నాయకులతో తాను సాగించే మంతనాలలో "మిగ్" విమానాలప్రాజెక్టు వ్యవహారంపై ప్రధానమైన చర్చలు జరగగలవని రక్షణమంత్రి శ్రీ చవాన్ మాస్కోకు బయలుదేరుతూ పత్రికా విలేఖరులకు తెలియజేశారు. అంతేగాక తాను రష్యావలన మరికొన్ని మిగ్ విమానాలను, జలాంతర్గాములను, డిస్ట్రాయర్ నౌకలను, ఫ్రిగేట్ నౌకలను, తేలిక రకం టాంకులను సంపాయించడానికి గూడా ప్రయత్నించగలనని ఆయన ఈ సందర్భంలో వెల్లడి చేశారు.

శ్రీ చవాన్‌తో గూడా భారత సేనాని జనరల్ చౌదురి మాస్కోకు పోతున్నారు. రష్యా టాంకులు ఎట్లాపనిచేసేది జనరల్ చౌధురి తనిఖీచేస్తారు. అవి బాగా పనిచేస్తున్నట్లు సంతృప్తి కల్గిన పక్షంలో వాటిని భారత్‌కు సమకూర్చు కోడానికి ఆయన ప్రయత్నం చేస్తారు.

భారత రక్షణమంత్రి అయినమనిషి రష్యాకు వెళ్లడం ఇదే ప్రథమం అని, ఈ యాత్ర రష్యానుంచి ఏదో సహాయాన్ని పొందడంకోసం గాక, ఈ ఉభయదేశాల మధ్య స్నేహాను బంధాలను అధికం చేసుకొనడం కోసం ఉద్దేశింపబడిందని శ్రీ చవాన్ అన్నారు.

హెచ్ ఎఫ్-24 రకం విమానాలకు మార్క్ 2 రకం ఇంజన్లను సంపాయించడానికి గూడా ప్రయత్నంచేస్తారా అని అడగ్గా శ్రీ చవన్ వ్యతిరేక సమాధానం ఇచ్చారు. ప్రయత్నించము అన్నారు.

రష్యాలో శ్రీ చవాన్ సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్‌తో, రక్షణమంత్రి మార్షల్ మాలినోవ్‌స్కీతో, ఇంకా ఇతర రష్యన్ నాయకులతో మంతనాలు జరుపుతారు. శ్రీ చవాన్ ఈ యాత్ర, ఆయనకు సోవియట్ నాయకులతో సన్నిహిత సరిచయం కల్గడానికిగూడా తోడ్పడగలదని పరిశీలకులు భావిస్తున్నారు. రష్యాలో తాను అనబడే నిజమైన నాయకులతో జరిపే మంతనాలలో, శ్రీ చవాన్‌వారికి భారతదేశం చెప్పాలా విధానాలనే అనుసరిస్తుందని, నిబంధ సధనాన్ని వదిలిపెట్టదని, శాంతికోసం, శాంతియుత సహజీవనంకోసం కృషిచేస్తూనే వుంటుందని పామీ ఇవ్వగలరని తెలియవస్తున్నది.

శ్రీ చవాన్ ఈ యాత్రవలన రక్షణ ఉత్పత్తి విషయంలో రష్యా భారతదేశాల మధ్య సహకారం సన్నిహితం కాగలదని అభిజ్ఞులు భావిస్తున్నారు. అంతేగాక వరప మైనధరలకు రవాణా విమానాలు, ఇతరరక్షణ సామగ్రుల పరికరాల కొనుగోలుకు మార్గం ఇందువల్ల సుగమం కాగలదనిగూడా భావిస్తున్నారు.

రష్యాలో ఈ వర్యటనలో రక్షణమంత్రి శ్రీ చవాన్ లెనిన్‌గ్రాడ్, వోల్గోగ్రాడ్, ఆస్ట్రాఖాన్, సెవాస్టపూల్ మొదలైన ప్రసిద్ధ పారిశ్రామిక ప్రాంతాలనుగూడా సందర్శిస్తారు. రష్యాలోని విమాన నిర్మాణ కర్మాగారాలను, రక్షణ కర్మాగారాలను, మిలటరీ అకాడమీలను, నౌకాకేంద్రాలను సందర్శిస్తారు.

రష్యా రక్షణమంత్రి భారత రక్షణ మంత్రికి విందుచేస్తారు.

దాపుడుధనాన్నిగూర్చి కూపీ ఇచ్చేవారికి బహుమతులు

ప్రభుత్వ చర్యలపై టి. టి. కే. వివరణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 28 :

దాపుడుధనంయొక్క పరిమాణాన్నిగూర్చి మదింపువేయటం చాలా కష్టమని, దాపుడుధనాన్ని వెలికితీసే యంత్రాంగాన్ని భారతప్రభుత్వం మెరుగు చేస్తున్నదని, సిబ్బందిని కూడా పెంచుతున్నారని ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి విశదంచేశారు.

దాపుడు ధనాన్నిగూర్చి సమాచారం తెలియచేసేవారికి బహుమతులు యివ్వబడుతున్నాయని, ప్రజలు కూపీలు అందివ్వటానికి దీనిని మరింత ఆకర్షణీయంగా చేయటానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆయన తెల్పారు. దాపుడుధన్నాన్ని బైటకి తీయటానికి అడ్డుదారేదీలేదని, ఇందుకు ఒకపద్ధతి నిరూపించవలసి ఉన్నదని ఆయన చెప్పారు. కేవలం అనుమానం తోచినంతమాత్రాన ఏ ప్రయివేటు సంస్థమీదనో దాడి చేయలేము వి, అందుకు యథార్థమైన సమాచారం తెలిసి ఉండాలని ఆయన అన్నారు.

దాపుడుధనం ఎంత ఉన్నదీ తెలుసుకోవటానికి పాతనోట్లన్నిటిస్థానంలో కొత్త నోట్లను తీసుకురావటం ఆచరణసాధ్యంకాని విషయమని, సర్క్యులేషన్‌లోఉన్న డబ్బులో నూరు రూపాయినోట్లు తక్కువ శాతమని, ఎక్కువ డబ్బు రు. 5, రు. 10 నోట్ల రూపంలో ఉన్నదని ఆయన చెప్పారు. నోట్ల ముద్రణాయంత్రంలో కొత్తగా నోట్లు ముద్రించటానికి అయిదేళ్ళు పడుతుందని ఆయన తెల్పారు.

పి. ఎల్. 480 నిధులు ద్రవ్యోల్బణానికి దారితీస్తాయా అన్న ప్రశ్నకు జవాబిస్తూ ఆయన అలా జరిగేదేకాని భారత ప్రభుత్వం పరిభ్రమణనిధిలో 25 శాతందాకా తీసివేస్తున్నదని, మిగతాదాన్ని భారత ప్రభుత్వ అమోదంతో అమెరికన్ అధికారులు వినియోగించనున్నారని చెప్పారు. అందులో కొంతభాగాన్ని సుస్థిరమైనదిగా ఉంచారు. దీనిలోకొంత ప్రయివేటు రంగంలోని పరిశ్రమలకు సాయపడటానికి వినియోగించే నిల్వ నిధిలో చేరుస్తారు.

చతుర్థ ఫైనాన్స్ కమీషన్ నివేదిక వచ్చే ఎడాది జూన్-జూలై నాటికి సిద్ధంకాగలదని ఆర్థికమంత్రి చెప్పారు. చతుర్థ ప్రణాళికపెట్టుబడిని ఇప్పుడు రు 17,000 కోట్లుగా ఏర్పాటుచేశారు. ఇతరులు అదిరు 30,000 కోట్లు ఉండాలంటున్నారు. కాని తాము ఈ పెట్టుబడి రు 20,000 కోట్లు. 22:000 కోట్ల మధ్య ఉండవచ్చునని భావిస్తున్నామని ఆర్థికమంత్రి తెల్పారు.

మొదటిప్రణాళికలో రాష్ట్ర ప్రణాళికలకు కేంద్ర సహాయం 33 1/3 శాతం ఉన్నదని, రెండవదానికి 50 శాతం వరకు, మూడవదానిలో 65 శాతం 85 శాతంవరకు ఉన్నదని అయన చెప్పారు. చతుర్థ ప్రణాళికలో నూరుశాతం సహాయం యివ్వటానికి ఆలోచిస్తున్నారు.

జాతీయ ప్రాముఖ్యతకల ప్రాజెక్టుల నిర్వహణకు కేంద్రం తీసుకుంటుందా అని ప్రశ్నించగా ఆర్థికమంత్రి కొత్త ప్రాజెక్టుల విషయంలో చతుర్థ ప్రణాళికనుగూర్చి ఈ మాదిరిగా ఆలోచిస్తున్నట్లు తెల్పారు, నాగార్జునసాగర్‌వంటి ప్రస్తుత ప్రాజెక్టులనూ మినహాయించి అయిన కేంద్రం వాటిని తీసుకునే అవకాశాన్ని కొట్టి పారెయ్యలేదు.

సువర్ణ నియంత్రణ ఉత్తర్వుయొక్క ప్రభావాన్నిగూర్చి మాట్లాడుతూ అయిన అది వదిసంవత్సరాల వధకంకాబట్టి దానిని గురించి ఇప్పుడప్పుడే మదింపు వేయలేమన్నారు దేశంలోనికి బంగారం దిగుమతికాకుండా నిషేధించటం భారతప్రభుత్వ నిధానమని, ఇది బంగారం దొంగతనంగా చేరవేయబడటానికి దారితీసిందని ఆయన తెల్పారు. ఈ సమస్యను పరిష్కరించటానికి ప్రభుత్వం కోస్తా ప్రాంతాలలోని ప్రస్తుత యంత్రాంగాన్ని మెరుగు పరుస్తున్నదని, అవసరమైతే సముద్రాలపైవెళ్ళి గారించటానికి వేగంగావెళ్లే సముద్ర నౌకలుకూడా ప్రభుత్వం వదేశపెడుతున్నదని ఆయన చెప్పారు, క్రమంగా ప్రజలు స్వర్ణనియంత్రణ ఉత్తర్వుయొక్కలక్ష్యాన్ని గుర్తిస్తున్నారని. స్వర్ణకాడుపుసైతం ఈ ఉత్తర్వు రద్దుకాపటానికి సుముఖులు కారని ఆయన తెల్పారు.

గోదావరిపై రైలు వంతెన అవసరమే

టి. టి. కె. వ్యాఖ్య; ఆర్థికశాఖకాని, రైల్వేశాఖకాని నిర్ణయం చెయ్యలేదని వెల్లడి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 28 :

గోదావరిపై రైల్వే వంతెన నిర్మాణంపై కేంద్ర ఆర్థికశాఖ అంతిమ నిర్ణయం తీసుకొన్నదా? అని ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిని విలేఖరులు ప్రశ్నించగా తనకు తెలిసినంతవరకు ఏ ఏ శాఖలూ సిద్ధాంతాలేదని, రైల్వేశాఖ యింకా ఒక నిర్ణయానికి రాలేదని ఆయన జవాబిచ్చారు.

పాతవంతెన కాలం తీరిపోయింది కాబట్టి, ఇంకొకచోట, హైదరాబాద్‌కు దూరం తగ్గించగల అనువైన ప్రదేశంలో రెండవ వంతెనను నిర్మించవలసిన అవసరంకలదని తాను భావిస్తున్నట్లు టి. టి. కె. చెప్పారు.

రక్షణ సంసిద్ధతగురించి అడిగిన ప్రశ్నకు కృష్ణమాచారి సమాధానమిస్తూ చైనాదక్షిణ వియత్‌నామ్‌లోకి కాని, లావోస్‌లోకి కానీ తుదకు భారత్‌లోకికాని వెళ్ళదలంతే అంతవనికీ దిగుతుంది కాబట్టి భారత్ అప్రమత్తతో వుండడం అవసరమని చెప్పారు.

టిబెట్‌లో చైనావారు రైల్వే మార్గాలు, రహదార్లు నిర్మిస్తున్నారు కాబట్టి భారత్ జాగ్రతతో వుండడం అవసరమన్నారు.

పశ్చిమ సరిహద్దులో పాకిస్తాన్‌నుంచి కంసమాదం గురించి కూడా అయన ప్రస్తావించారు. భుట్టో అంతర్గతపోరాటమనుకూవున్నారంటూ ఉదాహరణగా వి. కె. కృష్ణమీనన్ పేరు చెప్పారు.

అసియాలోను, తూర్పు ఆసియాలోను చైనా ప్రాబల్యం పెరుగుతున్నదన్నారు. బర్మా ప్రధాని నెవిన్ కమ్యూనిస్టులను తరిమివేస్తున్నారు. కాని బర్మాలో చైనా అభిమానుల ప్రాబల్యం కొంత వున్నందున భారత జాతీయులపై బర్మాప్రభుత్వం అనుసరించే వైఖరి అవలంబించినట్లే అభిప్రాయాన్ని శ్రీ కృష్ణమాచారి వ్యక్తపరిచారు.

కాంగోలో సమితి ఖర్చు

మాస్కో, ఆగస్టు 28: కాంగోలో సమితి తాలూకు ఖర్చుల విషయంలో వాటిని చెల్లించాలని తన్ను బలవంతంచేస్తే, ఇప్పుడు పాక్షిమ రాజ్యాలమధ్య ఏర్పడివున్న అనుకూల పరిస్థితి దెబ్బతిని పోగొడుతుందని రష్యా హెచ్చరించింది.

ఈ విషయంపై 'ప్రావ్దా' ఒక సంపాదకీయం వ్రాస్తూ కాంగోలోను, మధ్య ప్రాచ్యంలోను సమితి ఖర్చులక్రింద 50 మిలియన్ డాలర్లను రష్యాచేత చెల్లించేయాలని అమెరికా చేస్తున్న ప్రయత్నంవల్ల సమితికి దెబ్బ తగులుతుందని స్పష్టంచేసింది.

ఆంధ్ర రాజధానికికూడా ఆనరరీమాజిస్ట్రేట్ల వ్యవస్థ

జంటనగరాల్లో58మంది ప్రముఖపౌరులనియామకం

హైదరాబాద్, ఆగస్టు 28: జంటనగరాల్లో 58మందిపౌరులను ప్రథమశ్రేణి గౌరవ మాజిస్ట్రేట్లుగా నియమించారు. వీరిలో శ్రీ వేదప్రకాశ్, దుసాజ్, ఎస్. ఆర్. వెంకటేశం, నిర్మాం సత్యనారాయణలాంటి మాజీమేయర్లు, శాసనసభాసభ్యులు శ్రీమతి రోడామిస్త్రీ శ్రీమతిసుమిత్రాదేవి వున్నారు.

మద్రాస్ నగరములో అమల్లోవున్న పద్ధతిని అనుసరించే ఉద్దేశ్యముతో ప్రభుత్వము ఈ ఆనరరీ మాజిస్ట్రేట్లను నియమించినట్లు తెలుస్తోంది.

విధులను గూర్చి, 'బెంచీల' ఏర్పాటు గూర్చి చర్చించడానికి త్వరలో ఆనరరీ మాజిస్ట్రేట్ల సమావేశము జరుగనున్నది. మద్రాసులో బెంచీకోర్టుల నిర్వహణను పరిశీలించిన సిటీ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. డి. వి. రెడ్డి కూడా ఈ సమావేశములో పాల్గొంటారు.

ప్రభుత్వము వారి జి. ఓ. ప్రకారము రెండు బెంచీలు ఒకటి సికింద్రాబాద్‌లోను మరొకటి హైదరాబాదులోను ఏర్పాటు చేస్తారు. ప్రతి బెంచికోర్టుకు రోజుకు ముగ్గురు బెంచి మాజిస్ట్రేట్లు వుంటారు.

ఈ బెంచి కోర్టులు సి. పి. సి. 277, 278, 279, 285, 286, 289, 290, 323, 334, 336, 352, 426, 427, 447, 504 శతసుంత్రిందిల్లర్ కేసులను, టౌన్ న్యూసెన్సు చట్టము సెక్షన్ 5 క్రిందకు వచ్చే కేసులను విచారిస్తాయి.

* వర్గ ప్రకటనలు *

చి॥ యం. రాంరెడ్డి BA మొదటి సం॥రం మతిచలించి తిరుగుతున్నాడు. కనుగొనువారికి ఖర్చులుపోను తగు బహుమతి ఇవ్వగలను.
యం. నారాయన్ రెడ్డి, పస్టు రాజరం, (నయా) పడికొండ, వరంగల్‌జిల్లా, (ఎ.పి)

అంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ
(కాంప్ ఆఫీసు) "దిల్‌కుషా"
హైదరాబాదు-4

మొదటి సంవత్సరము బి. ఎస్‌సి. (హోమ్‌సైన్స్) ఇంటెగ్రేటెడ్ తరగతిలో ప్రవేశము.

హైదరాబాదు, హోమ్‌సైన్సు కళాశాలలో మొదటి సంవత్సరము బి. ఎస్‌సి. (హోమ్‌సైన్సు), యింటిగ్రేటెడ్‌కోర్సులో ప్రవేశమునకు దరఖాస్తులందుకొను గడువు తేది 1964 సెప్టెంబరు 3 వరకు పొడిగింపబడినది.

ప్రవేశమునుకోరు అభ్యర్థులు వెంటనే రూ. 1/- వేరుగాగాని మనియార్డరు ద్వారాగాని చెల్లించి దరఖాస్తు ఫారములు, యితర వివరములు ప్రిన్సిపల్, కాలేజ్ ఆఫ్ హోమ్‌సైన్సు, సైఫాబాద్, హైదరాబాదు వారి వద్దనుంచి పొందవలెను.

కనిష్ట వయోపరిమితి అనునైనవరిస్థితులలో అరువేలవరకు సడలింపబడును.

రిజిస్ట్రార్,
ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ.

అనంతపురం సబ్‌కోర్టులో, అనంతపురం

అర్జీదారులు: 1. జి. కమలమ్మ 2. జి. బాలలక్ష్మిరెడ్డి 3. జి. వెంకటరాజకుమారరెడ్డి.

In the matter of eXtention of Succession Certificate to the estate of late G. L. Reddy (alias Gooty Lakshminarayana Reddy·Gooty)

అర్జీదార్లు షెడ్యూలు దాఖలా Securities కు Succession Certificate Extend చేయుమని అర్జీ వుంచినారు. **10-9-64** తేదికి వాయిదా వేసినారు. అక్షేపణ వున్నవారు తదితరం కోర్టులో 10 AM కు అక్షేపణలు దాఖలు చేసుకోవలెను.

షెడ్యూలు

1. Rs. 2000/-due from State Bank of India, Brucepet, Bellary on bonds Nos B.L.000459 and B.L. 000460.
2. Rs 819.33 Nps due from the Same Bank being deposit in S. B. account No. 1852.
3. Rs 6000/-due on Claim No. DM/61/587-Policy No. M. V. 41438 on Vehicle No. APG 221 from the New India Assurance Co., Ltd, Bombay, Vijayawada Branch.

Anantapur 25-8-64 } కె. విరుపాక్షరెడ్డి, Advocate for Petitioners

---

భారతదేశపు జనాభాలెక్కలు 1961

గ్రామముల సర్వేలు, వృత్తుల సర్వేలు మరియు ఉత్సవముల, పండుగలపై ప్రత్యేక గ్రంథము

(ఈ (పచురణలు ఆంగ్లములో మాత్రమే లభిస్తాయి)

1. **సంపుటము IX-మద్రాస్ : VI భాగం గ్రామముల సర్వేకు సంబంధించిన ప్రత్యేక గ్రంథములు. నం. 3. అర్కనానహళ్ళి.**
(గ్రంథకర్త : పి. కె. నంబియార్, సూపరింటెండెంట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్, మద్రాస్. వెల: రు. 4-00 పై.
2. **సంపుటము IX-మద్రాస్ : VI భాగం. గ్రామముల సర్వేకు సంబంధించిన ప్రత్యేక గ్రంథములు. నం. 4. తిరువెళ్ళరై.**
(గ్రంథకర్త : పి. కె. నంబియార్, సూపరింటెండెంట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్, మద్రాస్. వెల: రు. 5-50 పై.
3. **సంపుటము IX-మద్రాస్ : VI భాగం. గ్రామముల సర్వేకు సంబంధించిన ప్రత్యేక గ్రంథములు. నం. 5. వీల్‌పట్టి.**
(గ్రంథకర్త : పి. కె. నంబియార్, సూపరింటెండెంట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్, మద్రాస్. వెల: 5-25 పై.
4. **సంపుటము XX-హిమాచల్ (పదేశ్ : VI భాగం. నం. 4. దేవీకోఠీ గ్రామపు సర్వే (చోరాతహసీల్, చంబాజిల్లా.)**
(గ్రంథకర్త : ఆర్. సి. సాల్‌సింగ్, సూపరింటెండెంట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్, హిమాచల్ (పదేశ్, సిమ్లా. వెల: 3-10 పై.
5. **సంపుటము XIX-ఢిల్లీ : VI భాగం. నం. 4. బేగంపూర్ గ్రామపు సాంఘిక, ఆర్థిక పరిశీలన.**
గంథకర్త : బలదేవ్‌రాజ్, సూపరింటెండెంట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్, ఢిల్లీ. వెల: రు. 3-30 పై.

కాపీలు యీ (పేదిచోట్ల విక్రయించబడతాయి:
ది మేనేజర్ ఆఫ్ పబ్లికేషన్స్, భారత (పభుత్వము, పబ్లికేషన్స్ బ్రాంచి, సివిల్ లైన్స్, ఢిల్లీ-6 లేక వారి స్థానిక ఏజెంట్లవద్ద.

DA-64/210

ఏజెంట్లు కావలెను

మా గేట్ బీడీలను ఆంధ్రప్రదేశమంతటా గల తాలూకాలలోను, పట్టణములోను విక్రయించుటకు ఏజెంట్లు కావలెను. షరతులకు, శాంపిల్సుకు వెంటనే వ్రాయండి: Gate Beedi Factory, Chetarigeri, Kurnool (A.P.)

నంద్యాల మునిసిపాలిటీ
టెండరు నోటీసు

నంద్యాల మునిసిపాలిటీకి 1964-65 సం॥రమునకు స్వీపరి వస్తువులను సప్లయి చేయుటకుగాను సీలువేసిన టెండర్లు తేది 8-9-64 సా॥ 4-30 గంటల వరకు నంద్యాల మునిసిపల్ కమిషనరుగారిచేత తీసుకొనబడును. మునిసిపల్ ఆఫీసు పనివేయు వేళలందు నంద్యాల మునిసిపల్ ఆఫీసు (పెజరీలో రు. 1/- ను చెల్లించి వివరములతో సహా టెండరు ఫారము మరియు నిబంధనల వివరములు పొందవచ్చును.

నంద్యాల, 23-8-64 } (Sd)N. మంగాచార్యులు, మునిసిపల్ కమిషనరు.

చిట్ టెండరు నోటీసు

అంధ్రప్రదేశ్ (పభుత్వము
పోర్టు డిపార్టుమెంటు

సీలు వేసిన టెండర్లు అంధ్రప్రదేశ్ స్టేటు పోర్టు ఆఫీసరు, కాకినాడ వారిచే 15-9-1964 వ తేదీ సాయంకాలము 3 గంటలవరకు బందరులేవులో "స్టెబిలైజేషన్ ఆఫ్ బార్"అను పని నిమిత్తం తీసికొనబడును టెండరు డాక్యుమెంట్లు, దరఖాస్తుపైన పన్నెండు రూపాయల ఇరువది నాలుగు పైసలు, చెల్లించి, 14-9-1964 తేదీ వరకు ఆఫీసువని చేయుకాలములో పోర్టుఆఫీసు, మచిలీపట్నము నుండి పొందవచ్చును.

కంట్రాక్టు స్వభావము: లమ్సమ్.
ఎర్నెస్టు మనీ డిపాజిటు: రూ. 6,200/-
సెక్యూరిటీ డిపాజిటు: రూ. 6,200/-

స్టేటు పోర్టు ఆఫీసరు,
ఆంధ్రప్రదేశ్, కాకినాడ.

శ్రీ జంతలూరి వెంకటరావుమృతి
అనంతపురం

శ్రీ వెంకటరావుగారు పోలీసుఆఫీసు మేనేజరుగా రిటైరయి, తమ 60వ సంవత్సరమున హఠాత్తుగా స్వర్గస్థులైనారు. వీరికి భార్య, 5 గురు కొమారులు, ఇద్దరు కుమార్తెలు గలరు. వీరెల్లరు దుఃఖసాగరమున మునిగియున్నారు. వీరు వారి ఆత్మకు శాంతి కలుగునట్లుగా దేవుని ప్రార్థించుచున్నారు.

సాల్ట్ కమిషనర్ వారి
కార్యాలయము, జైపూరు

మద్రాసు రాష్ట్రము, చెంగల్పట్టుజిల్లా, తైయ్యూరుగ్రామం, కోవిలంగ్ సాల్ట్‌ఫ్యాక్టరీ వద్ద సాల్ట్ డిపార్టుమెంటుకు చెందిన స. నెం. 1402 లో 1000 యకరములు భూమి ఉప్పు తయారు చేసుకొనుటకొరకు యిజారాకు లభించును. సాల్ట్‌డిపార్టుమెంట్ వారు తెలిసిన షరతులప్రకారము ప్రారంభమువేళ 20 సంవత్సరములకు లీజునకు యివ్వబడును. ఆసక్తిగల వ్యక్తులు పూర్తివివరములను డిప్యూటీ కమిషనరు, నెం. 94, గోపతి నారాయణస్వామిచెట్టి రోడ్డు, టి. నగర్, పి. బి. నెం. 1424, మద్రాసు-17 వారి నుండి పొంది, 1964 సెప్టెంబర్ 15 తేదీలోగా తమ దరఖాస్తులను పైనచెప్పబడిన అధికారికి దాఖలుచేయవలెను.

DA-22(71)/64

రాజధాని వార్తలు

లాఠీఛార్జీలో గాయపడిన బాలునికి చికిత్స

హైదరాబాద్‌బంద్ ఉద్యమంవారి ఊరేగింపుపై జరిగిన లాఠీఛార్జీలో గాయపడిన బాలుడు చీనారెడ్డి ఉస్మానియా ఆస్పత్రిలో కోలుకుంటున్నాడు. శ్రీ వందేమాతరం రామచంద్రరావు ఆస్పత్రికివెళ్లి ఆ పిల్లవానిని చూచారు.

* * *

క్షేత్రప్రచార కార్యకలాపాలు

రాష్ట్రంలో సమాచార, పౌర సంబంధాల శాఖవారు 1964 జూన్‌నెలలో నిర్వహించిన వివిధక్షేత్ర (పచార కార్యక్రమాలకు మొత్తం 4,29,242 మంది హాజరయ్యారు. ఈనెలలో జిల్లా పౌరసంబంధాధికారులు 159 చలనచిత్ర (పదర్శనలను నిర్వహించగా 1,29,167 మంది వాటిని తిలకించారు. ఈ మాసంలో నిర్వహించబడిన 4 (పదర్శనలకు 1,16,00మంది,147సంగీత నాటక కార్యక్రమాలకు 1,18,090 మంది 107 బహిరంగసభలకు 65,585 మంది హాజరయ్యారు.

* * *

ఉపన్యాసకార్యక్రమం

ఉస్మానియా వైద్యకళాశాల (హైదరాబాదు) వైద్యశాస్త్రసంస్థలో సోషల్. (పివెంటివ్ మెడిసిన్ అచార్యుడుగా వున్న డాక్టర్ వి. (పహ్లాద్, 1964 ఆగస్టు 29 వ తేదీన సాయంత్రం 4 గంటలకు హైదరాబాదు రెసిడెన్సీవద్దగల ఉస్మానియా వైద్యకళాశాలలోని వైద్యశాస్త్రి సంస్థ 6 వ నెంబరు లెక్చర్ హాలులో 'పటంచెరు గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో చేపట్టిన ఆరోగ్య పరిశీలన"పై (పసంగిస్తారు.

* * *

కార్మికశాఖామంత్రి పర్యటన
కార్యక్రమం

కార్మిక, రవాణాశాఖామంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ఆగస్టు 28 వ తేదీన కారులో విజయవాడవెళ్తారు. మర్నాడు ఏలూరువెళ్లి అక్కడ శ్రీ కృష్ణా జనసమిల్లును, రాష్ట్ర సమాచార కేంద్రాన్ని సందర్శించి ఆర్. టి. సి. డిపోను తనిఖీచేస్తారు. ఆతర్వాత తణుకు వెళ్లి పంచదారమిల్లును, అక్కమాంబా బట్టల మిల్లును సందర్శించి, యీ రెండు మిల్లుల కార్మికుల సమస్యా తాలూకు యూనియన్ భవనం (ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. 30 వ తేదీన తాడేపల్లిగూడెంలో ఆర్యవైశ్య సత్రం భవనానికి శంఖుస్థాపన చేస్తారు. తర్వాత పాలకొల్లులో వాణిజ్యమండలి వార్షికోత్సవంలో, నర్సాపురంలో హిందూస్త్రీ పునర్వివాహ సమితియక సంఘంలో ఇంగ్లీషు మీడియం పాఠశాల (ప్రారంభోత్సవంలోనూ పాల్గొంటారు. ఆగస్టు 31 వ తేదీన భీమవరం, విజయవాడలను సందర్శించి తిరిగి రాజధానికి సెప్టెంబర్ 1 వ తేదీ నాటికి చేరుకుంటారు.

ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ, రాజేంద్రనగర్, హైదరాబాదు.
ప్రకటన

రాజేంద్ర నగర్‌లోని వ్యవసాయ కళాశాలలో ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్‌లో ఎం.ఎస్.సి. (అగ్రికల్చర్) మొదటి సం॥లోనికి (పవేశము

పైకళాశాలలో (పస్తుతపు 1964-65 ఎకడమిక్ సంవత్సరములో ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్‌లో ఎమ్. ఎస్. సి. (అగ్రికల్చర్) కోర్సు (ప్రారంభింప ఉద్దేశింపబడినది. ఇది (ప్రారంభింపబడుటకు, తగిన వసతి మరియు అధ్యాపక బృందము లభ్యమగుట మున్నగు సౌకర్యములపై ఆధారపడియుండును. లభించే మొత్తము సీట్ల సంఖ్య ఆరు.

పైన తెల్పబడిన కోర్సులోనికి (పవేశము కొరకు ఈ క్రింద తెల్పబడిన అర్హతలు గల అభ్యర్థులనుండి దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి. దరఖాస్తు ఫారములకుగాను రు. 1-00 ను స్వయముగా గాని లేక రు. 1-15 పైసను మనియార్డరు ద్వారాగాని (ప్రిన్సిపల్, ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్, కాలేజ్ ఆఫ్ అగ్రికల్చర్, రాజేంద్రనగర్, వారికి చెల్లించి పొందవచ్చును. పోస్టులు స్టాంపులు, పోస్టల్ ఆర్డర్లు గాని లేక స్వంత చిరునామా వ్రాయబడిన కవర్లు గాని స్వీకరింపబడవు. సక్రమముగా పూర్తి చేయబడిన దరఖాస్తులు (ప్రిన్సిపల్, ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్, కాలేజ్ ఆఫ్ అగ్రికల్చర్, రాజేంద్రనగర్, హైదరాబాదు-30, ఆంధ్రప్రదేశ్ వారికి 1964 సెప్టెంబరు 15 వ తేదీనగాని, అంతకు ముందుగా గాని చేరునట్లు పంపబడవలెను.

అర్హతలు : ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్‌లో ఎమ్. ఎస్. సి. (అగ్రికల్చర్) లోనికి (పవేశమును కోరు అభ్యర్థులు యీ క్రింది పరీక్షలను స్వాయత్తయుండవలెను :

(i) ఉస్మానియా, లేక ఆంధ్రా, లేక శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయములయొక్క అగ్రికల్చర్‌లో బి. ఎస్‌సి. డిగ్రీపరీక్షనుగాని లేదా అందుకు సమానముగా గుర్తింపబడిన ఒకపరీక్షనుగాని రెండవతరగతిలోగాని, సబ్జక్టులో కనీసము 50% కు తక్కువకాని మార్కులతో స్వాయత్తయుండవలెను.

లేదా

(ii) వ్యవసాయమునకు సంబంధించిన మరి యే యితర రంగములోనైనను బి.ఎస్‌సి. డిగ్రీ పరీక్షను రెండవ తరగతితో స్వాయత్తయుండి, ఆ సబ్జక్టులో రెండు సంవత్సరాలు బోధనానుభవము గాని లేక ఫీల్డు అనుభవము గాని కలిగియుండవలెను.

రిజిస్ట్రార్,
ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ.



ఆగస్టు 20 వ తేదీన సర్కిటన్‌లో (నార్వే) బ్రిటిష్ ఒలింపిక్ హాకీజట్టుకు, జపాన్ హాకీజట్టుకు పోటీ జరిగేముందు రెండు టీముల నాయకులు డేవీస్, ఇవహాషీ (ఎడమవైపు) కరచాలనం చేస్తున్నప్పటి చిత్రం. —యు. పి. ఐ.)

క్రీడారంగం

కంబోడియాపై భారత ఫుట్‌బాల్ జట్టు విజయం

కౌలాలంపూర్, ఆగస్టు 28: గతరాత్రి ఇచ్చట మొదలైన సప్తమ వార్షిక ఫుట్‌బాల్ టోర్నమెంటులో భారత్ కంబోడియాపై 4-0 గోలులతో గెలుపు సాధించింది.

విరామసమయానికి 1-0 గోలు ఆధిక్యతలో వున్న భారత్, అనంతరం పదినిమిషాలలో మూడుగోలులు కొట్టింది.

భారతజట్టు నాయకుడు, ఇన్‌సైడ్ లెఫ్ట్ మణి గోస్వామి ఒక గోలు, ఇన్‌సైడ్ రైట్ దెరిక్ డిసౌజ రెండు గోలులు, రైట్ ఎక్స్‌ట్రీమ్ ఇంద్రజిత్‌సింగ్ ఒక గోలు కొట్టారు.

29 వ భారత్ థాయ్‌లెండ్‌తో పోటీ చెయ్యవలసివున్నది.

గట్టిపోటీ పిమ్మట లాల్ ఓటమి

సౌదాంప్టన్ (న్యూయార్క్), ఆగస్టు 28: నిన్న నిక్కోడ మెడాల్స్ లాన్ టెన్నిస్ టోర్నమెంటు మూడవ రవుండ్‌లో అమెరికన్ బిల్ బాండ్ భారత ఆటగాడు (ప్రేమ్‌జిత్ లాల్‌పై 11-9, 4-6, 9-7 గేములలో గెలుపొందారు. ఈ మ్యాచి 26 వ తేదీ రాత్రే (ప్రారంభమైంది. కాని వర్షం రావడం వల్ల వెలుగు తగ్గడంవల్ల నిన్నటికి వాయిదా పడింది.

అక్టోబర్ 2 నుంచి మద్రాసులో క్రికెట్ టెస్ట్

బెంగుళూరు, ఆగస్టు 27: ఆస్ట్రేలియా క్రికెట్‌జట్టు సెప్టెంబర్ 28 వ తేదీన మద్రాసు చేరుతుంది. మద్రాసులో అక్టోబర్ రెండవ తేదీనుంచి మొదటి టెస్టు జరుగుతుంది. రెండవటెస్ట్ బొంబాయిలో అక్టోబర్ 10 వ తేదీనుంచి, మూడవటెస్ట్ అక్టోబర్ 17 వ తేదీనుంచి జరుగుతవి.

ఢిల్లీలో బ్రిటిష్ డెప్యూటీ హైకమీషనరుగా స్టాట్

లండన్, ఆగస్టు 26: ఢిల్లీలో బ్రిటిష్ డెప్యూటీ హైకమీషనరుగా శ్రీ డి. ఏ. స్కాట్ నియమింపబడ్డారని నేడిక్కడ కామన్వెల్త్ సంబంధాల కార్యాలయం (పకటించింది.

ఆయన శ్రీ ఆర్. హెచ్. బెల్చర్‌స్థానంలో పనిచేస్తారు. ఆయన ఈ పదవిని జనవరిలో స్వీకరిస్తారని భావిస్తున్నారు.

శ్రీ స్కాట్ వివాహితులు. ఆయనకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. (పస్తుతం ఆయన ఇంపీరియల్ డిఫెన్సు కాలేజీలో ఒక కోర్సుకు హాజరవుతున్నారు.

జాంబియా అధ్యక్షుడిగా కెన్నెత్ కువాండా ఎన్నిక

లుసాకా, ఆగస్టు 25: జాంబియా అధ్యక్షుడిగా నిన్న ఉత్తర రొడీషియా (పధాని డాక్టరు కెన్నెత్ కువాండా (40) పోటీలేకుండా ఎన్నికైనారు. అక్టోబరు 24వ తేదీన ఉత్తర రొడీషియా జాంబియా స్వతంత్ర రాజ్యంగా అవతరిస్తున్నది. ఆయన ఈ యేడాది జనవరినుండి (పధానిగా పని చేస్తున్నారు.

బ్రి. గయానాగవర్నర్‌కు లండన్‌నుంచి పిలుపు

జార్జిటౌన్, ఆగస్టు 27: బ్రిటిష్ గయానా గవర్నర్ సర్ రిచర్డ్‌ను మంత్రివర్గానికు తిండన్‌కు రావలిందిగా పిలుపు వచ్చింది. సెప్టెంబరు 12 వ ఆయన లండన్‌కు బయలుదేరుతారు.

ఆర్జిజర్, ఆగస్టు 27: సెప్టెంబరు 20 వ ఆర్జీరియా పార్లమెంటుకు ఎన్నికలు జరుగుతాయి.

తిరుపతి మంచి చెడ్డల బాధ్యత
దేవస్థానంపై కలదని
శ్రీ తిమ్మారెడ్డి

తిరుపతి, ఆగస్టు 27: తిరుపతి కేవలం యాత్రాస్థలం. తిరుపతియొక్క మంచిచెడ్డల బాధ్యత దేవస్థానంపైనుండి అని శ్రీ పెద్ది రెడ్డితిమ్మారెడ్డి మొన్న ఇక్కడ చెప్పారు.

తిరుపతి పురపాలకసంఘంవారు సమర్పించిన పౌరసన్మానపత్రమునకు సమాధానమిస్తూ ఆయన ఇంకా ఇలా అన్నారు: "తిరుపతి పుణ్యక్షేత్రమంటే కేవలం తిరుమల అనే భావం లేస్తే, తిరుమల, తిరుపతి వేరువేరుకాదు. దురదృష్టవశాత్తు తిరుపతినిట్లు దేవస్థానం బోర్డువారి వైఖరి అవిధంగావుంది. తిరుపతికి తమకు సంబంధం లేదన్నట్లుగా వారు భావిస్తున్నారు.

కాంగ్రెసువారికి, వారి (పభుత్వానికి-(పజలకు సాధ్యమైనంత మేలు చేయాలనివుంది. కానీ (పభుత్వం అనుకొన్నంతత్వరగాగానీ, ఆమకున్నదాంట్లో ఆరోవంతుగానీ (పజలకు మేలు జరగడంలేదు. ఇందుకు (పస్తుతమున్న బూజాపట్టిన (పభుత్వ యంత్రాంగము కారణము. ఆహారసమస్యను ఆధారంగా తీసుకుని అలజడిని సృష్టించివందువల్ల కమ్యూనిస్టులు మరీ బలహీనపడుతారుకాని బలపడరు.

మంత్రిపదవి సులువు. కాని ఈ రాష్ట్రి నాయకత్వం చాలా కష్టంతో కూడినదని నా అభిప్రాయం."

పురపాలకసంఘాధ్యక్షుడు శ్రీ పి. యస్. గురువారెడ్డి సభకు అధ్యక్షతవహించారు. ఉపాధ్యక్షుడు శ్రీ సి. వెంకటయనాయుడు సన్మానపత్రమును సమర్పిస్తూ, యాత్రికులకు, రదితరులకు కనీస సౌకర్యములు కల్పించడంలో పురపాలకసంఘం ఎదుర్కొంటున్న సమస్యల విషయంలో దేవస్థానంవారు తమ బాధ్యతను నిర్వహించునట్లుగా చూసి తోడ్పడవలసిందిగా శ్రీ తిమ్మారెడ్డిని కోరారు.

శ్రీ తిమ్మారెడ్డి గౌరవార్థమై జరిగిన విందులో, సహకారశాఖ రిజిస్ట్రారు శ్రీ చంద్రశేఖరం మాట్లాడుతూ, కాంగ్రెసు సంస్థవట్ల యువకులకు (పాధాన్యం కల్పించాలన్నారు. (స్వ. వి.)

(పభుత్వ ఆహారవిధానం పట్ల నిరసన
బహిరంగసభలో తీర్మానం

హైదరాబాద్, ఆగస్టు 27: (పభుత్వ ఆహారవిధానమును నిరసిస్తూ, ఆహారధాన్యాలకు వ్యాపారమును (పభుత్వము స్వాధీనము చేసుకోవాలని కోరుతూ నేడు ఇక్కడ కమ్యూనిస్టు (దక్షిణపక్షము) పార్టీ అధీన కార్మిక సంఘాలు ఏర్పాటుచేసిన బహిరంగసభలో ఒక తీర్మానము చేశారు.

మరొక తీర్మానముద్వారా పౌరుల ఆహార సంఘం జరిపిన శాంతియుత (పదర్శనపై పోలీసుల లాఠీఛార్జీగూర్చి విచారణ జరిపించాలని, హైదరాబాద్ బంద్‌ను జరిపినవారిని విడుదలచేయాలని కోరారు.

సభకు శాసనసభ్యులు (పతిపక్షనాయకుడు శ్రీ మక్దుంమొహియుద్దీన్ అధ్యక్షత వహించారు.

అంతకుముందు సమ్మెనిస్తు కార్యకర్తల ఊరేగింపు జరిగింది. 35 కార్మికసంఘాలకు చెందిన దాదాపు అయిదువేలమంది (పదర్శనములో పాల్గొన్నారు.

సెప్టెంబరు 3 వరకు బంద్ నాయకుల నిర్బంధం

నిన్న హైదరాబాద్ బంద్‌ను (పేరేపించిన సంయుక్త పోలిటికల్ పార్టీ నాయకులు శ్రీ బద్రివిశాల్‌పిట్టి, శాసనసభ్యులు శ్రీ సురవరం సుధాకర్‌రెడ్డి, ఇంకా 22 మందిని సెప్టెంబరు 3 వరకు జుడిషియల్ కస్టడీలో నుంచాలని మాజిస్ట్రేటు ఉత్తర్వు చేశారు.

మద్రాసు వార్తలు

మద్రాస్ గవర్నరు

మద్రాసు, ఆగస్టు 24: గవర్నరు శ్రీ జయచామరాజ ఒడయర్ సెప్టెంబరు 3 వ కలకత్తా సందర్శిస్తారు. 2 వ తేదీన ఇక్కడ నుండి బయలుదేరి 4 వ తిరిగివస్తారు. గవర్నరు వారి ఉదయం బయలుదేరి ఉత్తర అర్కాట్‌జిల్లా పర్యటనకు వెళ్లారు.

పుదుచ్చేరి శాసనసభా కాంగ్రెస్: 31 న నాయకుని ఎన్నిక

మద్రాస్, ఆగస్టు 27: పుదుచ్చేరి శాసనసభకు నూతనముగా ఎన్నికైన కాంగ్రెస్ సభ్యులు ఆగస్టు 31 న సమావేశమై పార్టీ నాయకుని ఎన్నుకుంటారు. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ శ్రీ ఆర్. వెంకట్రామన్‌ను పరిశీలకుడుగా నియమించారు. శ్రీ వెంకట్రామన్ 30 వ తేదీ సాయంత్రం బయలుదేరి పుదుచ్చేరి వెడతారు. పార్టీ సమావేశము 31 ఉదయం 10 గంటలకు రాష్ట్ర కాంగ్రెసు కార్యాలయంలో జరుగుతుంది.

(పధానమంత్రికి పౌర సన్మానం

మద్రాస్, ఆగస్టు 27: నిస్పృహాయం (తము జరిగిన సమావేశములో మద్రాస్ నగర సభ (పధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి పౌరసన్మానము చేయాలని కార్పొరేషన్ కౌన్సిల్ ఏకగ్రీవముగా నిశ్చయించింది. సమావేశమునకు మేయర్ శ్రీ ఎమ్. కృష్ణమూర్తి అధ్యక్షతవహించారు. స్వాగత (పతిపాదనను సమర్పించాలని శ్రీ సి. చిట్టిబాబు (డి. యం. కె.) (పతిపాదించిన తీర్మానమును శ్రీ ఎమ్. జి. వినాయగమూర్తి (కాంగ్రెసు) బలపర్చారు.

గోధుమ పదార్థాలపై నిర్బంధాలు రద్దు

మద్రాస్, ఆగస్ట్ 27: రాష్ట్రంలోని గోధుమ పదార్థాలపైగల నిర్బంధాలను మద్రాస్ (పభుత్వమువారు తీసివేశారు. గోధుమ సరఫరాకోటాను 50 నుండి 40% కు తగ్గించినందున నిర్బంధాలను తొలగించుటకు వీలుఏర్పడింది.

ఆలోరికాలకుకూడా చప్పట్లుగోడు

మద్రాసు, ఆగస్టు 27: మద్రాసు నగరములోని ఆటోరిక్షాలకు అక్టోబరు 1 వ తేదీలోగా పచ్చరంగు వేయాలని (పభుత్వము (పకటించింది.

శ్రీ వి. కక్కన్

మద్రాస్ ఆగస్ట్ 27: హోంమంత్రి శ్రీ వి. కక్కన్ ఆరోగ్యపరీక్షనిమిత్తము నేడు జనరల్ ఆస్పత్రిలో చేరారు. వీరు మూడు రోజులు ఆస్పత్రిలో వుంటారు.

పలమనేరు సమితి
అధ్యక్ష ఉపాధ్యక్షులు

పలమనేరు, ఆగస్టు 28: పలమనేరు పంచాయతీ సమితి అధ్యక్షుడుగా శ్రీ బి. రామగౌడు, ఉపాధ్యక్షుడుగా శ్రీ పి. వి. రాజారెడ్డిగార్లు ఎన్నికైనారు. శ్రీమతి టి. రెడ్డమ్మ, శ్రీమతి బి. శాంతమ్మ, సర్వశ్రీ కోదండయ్య ఎ. రత్నం, టి. చిదంబరం శెట్టి, ఎస్. ఏ. భాదర్‌గార్లు సభ్యులుగా కో ఆప్టు చేసుకోబడినారు.

ఇ. వి. పద్మనాభన్ ఫిర్యాదు

హైదరాబాద్‌బంద్ వాయకులలో ఒకరైన శ్రీ ఇ. వి. పద్మనాభన్, తనను కొంతమంది ఎత్తుకొనిపోయి నిర్బంధములో వుంచినట్లు ఆరవ నగర మాజిస్ట్రేటుముందు ఫిర్యాదు చేశారు. నిర్బంధములో అమర్యాద ఏమీ జరుగనప్పటికి శాసనవిరుద్ధంగా జరిగిన శాంతర్యను గూర్చి విచారణ జరిపించి చేయగలను శిక్షించాలని ఆయన కోరారు. మాజిస్ట్రేటు కేసును దాఖలు చేసుకున్నారు.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, ఆగస్టు 28: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

11. తెల్ల జొన్నలు	66/75
12. చాస్తి జొన్నలు	60/64
13. పచ్చ జొన్నలు	62/63
14. పసుపు	125/150
15. కందులు:	90/95
16. ఎర్రకందులు	85/92
17. పెసలు:	70/73.80
18. మినుములు	58/62
19. లంకలు	
20. శనగలు	82/85
21. ఉలవలు	44/45
22. బీర్లము	70/95
23. మిర్చి	150/170
24. చింతపండు	80/106
25. ఉల్లిగడ్డ	22/25.75
26. గోధుమలు	115/125
27. ఎర్రగోధుమలు	90.95
28. మక్క గోధుమలు	90/92
29. కుమ్మలు	71/72
30. నువ్వులు	170/190
31. ఇలాతి పలుకు: చిన్నవి	106/115
32. ఇలాతి పప్పు: పెద్దది	135/137
33. ఆముదాలు	79.50/80
34. పత్తి గింజలు	43/48.50
35. నూనె	26/50
36. పెద్ద కందిపప్పు	125/130
37. చిన్న కందిపప్పు	115/120
38. పెసరపప్పు:	80/81
39. శనగపప్పు:	125/130
40. పీస శనగపప్పు	94/100
41. మినప్పప్పు:	104/110
42. లంక పప్పు	
43. ధనియాలు	205/215
44. ఇలాతికాయ.	

వెండి మార్కెట్

హైదరాబాద్, ఆగస్టు 28: నమ్రదాల రామచుల్లుగారు చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు: 42080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 255-00
2. వెండి 10 గ్రాములు రు. 2-60

మద్రాస్ మార్కెట్
వెండి ధరలు

మద్రాసు, ఆగస్టు 28:

వెండి కిలోగ్రాం	రు. 263.00
వెండి చిల్లరధర (10 గ్రాములకు)	రు. 2.68
వేరుశెనగ నూనె	
మద్రాస గిడ్డంగివద్ద చిల్లరగా (100 కిలోగ్రాములకు) రెడి	రు. 252.00
వేరుశెనగ పిండి	
(72 కిలోగ్రాముల బస్తా)	రు. 35.50
ఆముదం	
(100 కిలో గ్రాం) తిరువత్తూరు	రు. 180.00
వేరుశెనగ కాయలు	
80 కిలోగ్రాం	
బోల్డు	
సుపీరియర్	
కోడి పిట్టాటి	రు. 108టు110
కొబ్బరినూనె	
(16.5 కిలోగ్రాం)	
క్విలన్ యం. యస్.	రు. 49.00
ఆరోప	రు. 48.00
రాజా	రు. 48.00

న్యూయార్క్ పతిమార్కెట్

న్యూయార్క్, ఆగస్టు 28: అక్టోబరు వాయిదా ధరలు నేడు ఇలా వున్నవి:

(పారంభం ధర	31.95
ముగింపు ధర	31.95

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7;
ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

ఆదివారం, ఆగస్టు 30

హైదరాబాద్ - ఎ
(405.4 మీటర్లు)

ఉ. 6-30 మంగళహారతి 6-45 భక్తిరంజని 6-55 నూతన భక్తి గీతములు 7-15 సంకీర్తనం (భక్తిపాటలు) 7-30 అమరవాణి 7-45 సుబద్ధ సంగీత: 8-15 లలిత సంగీతం 8-30 మరాటీ శ్రోతలకు 9-00 వాతావరణసూచన. 9-30 కన్నడ శ్రోతలకు 10-00 డి. కె. దరార్: వయొలిన్.

మ. 12-30 చిత్రజగత్ 1-00 రంగవల్లి 1-40 హిం. వా. 2-00 వాతావరణ సూచన 2-10 ఉ.వా. 2-20 బాలవినోదం 3-00 వేణునాదం: నాటిక.

సా. 6-00 స్

కేంద్రప్రభుత్వ సిబ్బంది కరువుభత్యం సమస్య

పరిశీలనకు శ్రీ ఎస్. కె. దాస్‌తో ఏకసభ్య సంఘం నియమించే నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 27: కేంద్రప్రభుత్వోద్యోగులకు కరువుభత్యం విషయంలో చేయదగు సహాయాన్ని పరిశీలించ, ఒకసదస్సు ఆంధ్రప్రదేశ్ మిత్రం సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ ఎస్. కె. దాస్‌ను స్వతంత్రంగా వ్యవహరించే ఏకసభ్య సంఘంగా నియమించాలని కేంద్రప్రభుత్వం నేడు నిశ్చయించింది.

ఈ పదవిని స్వీకరించడానికి శ్రీ దాస్ అంగీకరించినట్లు తెలుస్తోంది.

ధరల పెరుగుదలవల్ల తమ సిబ్బందికి చేయదగు సహాయం సమస్య పరిశీలించేందుకు స్వతంత్రంగా వ్యవహరించే ఒకసంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఇటీవల ప్రభుత్వం చేసిన ప్రకటన పాఠకులకు తెలిసిందే.

ద్విరీయ వేతన నిర్ణయసంఘం తన నివేదికలో చేసిన సిఫార్సులకు లోబడి, ధరల పెరుగుదలకు దారితీసిన వివిధ కారణాలను, దేశ ఆర్థిక వ్యవస్థ స్థితిగతులను, జీతాల పెంపకంవల్ల ధరలపై కలిగేప్రభావాన్ని, తదితర ముఖ్య విషయాలను దృష్టిలోఉంచుకుని, ఈ సంఘం, కరువుభత్యం సమస్యను పరిశీలించవలసి ఉంటుంది.

వివిధ జీతాల స్థాయిలలో ఇదివరకే మంజూరు చేయబడిన పరిహారాన్ని పరిశీలించి, అవసరమైన మార్పులను సూచిస్తూ ఈ సంఘం నీతిసంతత్వరలో ప్రభుత్వానికి నివేదిక అందజేస్తుంది.

ఈ సంఘం తాను అనుసరించే విధానాన్ని స్వయంగా రూపొందించుకుంటుంది. అవసరమనుకున్న సమాచారం, సాక్ష్యం ఆడిగి తెప్పించుకుంటుంది. కేంద్ర మంత్రిత్వశాఖలు, ఇతర శాఖలు దీనికి ఆవసరమైన సమాచారం, పత్రాలు సమకూరుస్తాయి.

ధరల పెరుగుదలకు ప్రధాన కారణం

డాంగే వివరణ

బొంబాయి, ఆగస్టు 28: ధరల పెరుగుదలకు దాపుడు ధనం కారణమనటం ఒక 'భ్రమ' అని కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఏ. డాంగే అభిప్రాయపడ్డారు. దీనికి అసలు కారణం వాయిదా వ్యాపారం అని ఆయన అన్నారు.

నిన్న సాయంత్రం ఇక్కడ ఒక బహిరంగ సమావేశంలో మాట్లాడుతూ ఆయన సినీ కళాకారులవద్దనుండి దాపుడుధనాన్ని స్వాధీనం చేసుకున్న విషయాన్ని ప్రస్తావించి, ఇది ధరల పెరుగుదలకు సంబంధించిన ముఖ్య సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్ళించటానికి ప్రభుత్వం చేసిన ఎత్తు అన్నారు. తారలు, గాయకులు 'తమ స్వంత ప్రతిభ' లో సంపాదించుకున్న దాపుడు ధనానికి, పారిశ్రామికవేత్తలు, వాయిదా వ్యాపారస్థులవద్ద ఉన్న దాపుడు ధనానికి, తేడా ఉన్నదని ఆయన తెల్పారు. సినీ కళాకారుల దాపుడుధనం రాబడి పన్నుక్రింద కొన్నివేల రూపాయలను ఎగవేసిన మొత్తమని, కాని వ్యాపారులవద్ద ఉన్న దాపుడుధనం నరుకు దాచివేతకు, వాయిదా వ్యాపారానికి ఉపయోగపడుతున్నదని శ్రీ డాంగే చెప్పారు.

పన్ను ఎవరు ఎగవేసినా వారిని క్షమించి వూరుకోవా లనటంలేదని, కాని పెద్ద పెట్టుబడిదార్ల విషయంలో కూడా చర్య తీసుకోవాలని కోరుతున్నామని ఆయన సూచించారు.

గ్రీస్‌తో సైప్రస్ ఐక్యత

నికోషియా, ఆగస్టు 27: గ్రీస్ లో సమైక్యం కావటమే గ్రీక్ సైప్రియట్ ప్రజల అభిమతమనీ వారు అందుకు ప్రాధాన్యత నిస్తారని అధ్యక్షుడు మకారియోస్, సైప్రస్‌కు కొత్తగా నియుక్తులైన గ్రీక్ రాయబారికి స్పష్టంచేశారు.

అయితే గ్రీస్‌తో సైప్రస్ చేరిక, ఏవిధమైన షరతులు పరిటాలులేకుండా జరగవలసి ఉంటుందన్నారు.

మకారియోస్ త్రైరోయాత్ర

నికోసియా, ఆగస్టు 27:—సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్, విదేశాంగమంత్రిని వెంటపెట్టుకొని రేపు త్రైరో వెళుతున్నారు. అక్కడ వారు ఆ దేశపు అధ్యక్షుడు నాసర్‌తో సమాలోచనలు జరుపుతారు.

అర్దురు నాగద్రోహులు శరణాగతి

కొహిమా, ఆగస్టు 28: 26 వ తారీఖున అర్దురు నాగవిద్రోహులు ఆయుధాలతో సహా లొంగి ఒక నోటిఫైడ్ కమిషనర్ తాలూకు అడిషనల్ డిప్యూటీ కమిషనర్ కు లొంగిపోయినట్లు ఇక్కడికి నేడుచేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

అగాతో ప్రాంతం అడవులలోంచి వీరు వచ్చారు. వీరివద్ద ఆరు రివాల్వర్లు, మందు పాతుగ్రి, నాలుగు రైఫిళ్ళు, ఒక స్టెన్ తుపాకి, రెండు తేలికరకం మరతుపాకులు వున్నాయి.

ఎర్రగొండపాలెం సమితి అధ్యక్షులు

హార్కాపురం, ఆగస్టు 28: కర్నూలు జిల్లా ఎర్రగొండపాలెం సమితి అధ్యక్షులుగా ఎన్నికైనది, 26 వ తేదీ ఆంధ్రపత్రికలో ప్రచురించినట్లు శ్రీ బాల కోటయ్యగారు కాదని, శ్రీ వేగినాటి కోటయ్యగారు అని గమనించవలెను. (స్వ. వి.)

భారత్-పాక్ హోం మంత్రులసభ

బహుశా సెప్టెంబర్ రెండోవారంలో

న్యూఢిల్లీ, ఆగస్టు 28: భారత్ పాకిస్తాన్ హోంమంత్రుల సమావేశం బహుశా సెప్టెంబరు రెండోవారంలో జరగవచ్చునని తెలియవస్తున్నది.

ఈ సమావేశానికి తగిన తేదీని గురించి ఇప్పుడు ఉభయదేశప్రభుత్వాలమధ్యను ఉత్తరప్రత్యుత్తరాలు జరుగుతున్నాయి

మధురలో అమ్మకంపన్ను ఎగవేతదార్లపై సోదా

మధుర, ఆగస్టు 27: అమ్మకంపన్ను ఎగవేత విషయంలో మధుర వాణిజ్యపన్నుల డెప్యూటీ కమిషనరు శ్రీ టి. ఎం. సుందరదాస్ మిల్లులు, షాపులు, వాణిజ్య సంస్థలు, గిడ్డంగులను సోదాచేశారు. తెనిమ్యాబోర్డు అధ్యక్షుడు శ్రీ ఈ. పి. రాయప్ప అదేశాలపై ఆయన ఈ చర్య తీసుకున్నారు. వాణిజ్య పన్ను కట్టని సుమారు 1 కోటి రూపాయిల ఖరీదైన సరుకులు దొరికాయి.

మొత్తం 44 సంస్థలను సోదాచేశారు. స్వాధీనపడిన సరుకులవల్ల అమ్మకంపన్నుద్వారా రు 1½ లక్షలు రానున్నదని తెలుస్తున్నది.

మిల్లువస్త్రాలకు కంట్రోలు ధరలు

అక్టోబరునుంచి అమలు

బొంబాయి, ఆగస్టు 27: మిల్లువస్త్రాలకు అక్టోబరునెల నుంచి కంట్రోలు ధరలు నిర్ణయింపబడగలవని, అందు నిమిత్తం ఇప్పుడు టెక్‌స్టైల్ కమిషనరు, ఆయన సహచరులు వివరాలు తయారుచేస్తున్నారని తెలియవస్తున్నది.

ఈ కంట్రోలుక్రింద కు నాల్గురకాల వస్త్రాలను చెస్తారని, అవి (1) ధోతీలు, (2) చీరలు (3) లాంగ్‌క్లాత్ (4) షర్టింగులు అని, మొత్తం ఉత్పత్తిలో 40 మొదలు 45 శాతందాకా ఈ కంట్రోలు విధింపబడుతుందని గూడా తెలియవస్తున్నది.

ఈ వ్యవహారాన్నిగురించి టెక్‌స్టైల్ కమిషనర్ బొంబాయి, అహ్మదాబాద్, పశ్చిమ బెంగాల్‌బట్టల మిల్లులవారితో మంతనాలు సాగించారు. 1963 ను ప్రాతిపదిక సంవత్సరంగా తీసుకొని, కంట్రోలుధరలు నిర్ణయిస్తే, ఈ పథకాన్ని సిద్ధం చేయడంలోగాని, అమలుపరచడంలోగాని ఇబ్బంది ఏమీ వుండదని పట్టాలమిల్లులవారు భావిస్తున్నారు.

బహుశా ఈ కంట్రోలు ధరల పద్ధతి అక్టోబరు మొదటివారంనుంచి అమలులోకి రావచ్చు.

బొంబాయి తారల వద్ద మరో లక్షపైగా

బొంబాయి, ఆగస్టు 27: బొంబాయి సినీతారలు, వారి సన్నిహిత బంధువులవద్ద నుండి కేంద్ర ఆర్థికశాఖ వ్యవహార విభాగం (ఎన్‌ఫోర్స్‌మెంటు డైరక్టరేట్) అధికారులు నేడు మరో రు. 1,20,000 లను స్వాధీనం చేసుకున్నారు.

శ్రీ రాజకపూర్ భార్యపేరిటఉన్న బ్యాంకు లాకరులో ఈ డబ్బు దొరికింది. వేరు రెండు లాకర్లను తెరిచిచూశారు. సీలువేసి ఉంచబడిన మిగతా అరించిని రేపు తెరుస్తారు.

సోమవారంనాడు ఇంతవరకు అధికారులు స్వాధీనం చేసుకున్న భారత, విదేశీద్రవ్యం మొత్తం రు 39 లక్షలకుపైగా ఉన్నది. అనేక బంగారు కడ్డీలు, నగలుకూడా స్వాధీనం చేసుకోబడినాయి.

రాజధానిలో వరద ప్రాంతం

ప్రధాని పర్యటన

న్యూఢిల్లీ, ఆగస్టు 27: ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి నేడు ఢిల్లీరాష్ట్రంలో వరద దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటించారు.

ఈ వరదలో నజఫ్‌ఘర్ ప్రాంతం బాగా ఛిన్నాభిన్నమైనది. అక్కడకు గూడా ప్రధాని వెళ్ళారు, అచ్చట ప్రజలు ఆయన్ను కలుసుకొని తమకు కమిషన్ మొదలైన సౌకర్యాలు కావాలని కోరారు.

ఆ తర్వాత ఆయన ఈ వరదల పరిస్థితిని గూర్చి ఒక ప్రకటనచేస్తూ, ఢిల్లీ, పంజాబు ప్రభుత్వాలు ఈ వరదల నిరోధానికి సమష్టి ఆలోచనలు చేయాలనీ, సమష్టి పథకాలు అమలు జరపాలని సూచించారు.

అనధికార సంస్థలచే ప్రణాళికా ప్రచారం

ఆంధ్రలో పరిశీలన

సంఘం పర్యటన

హైదరాబాద్, ఆగస్టు 26: భారత సేవక్ సమాజ్, తదితర అనధికార సంస్థలు నిర్వహిస్తున్న ప్రణాళికా ప్రచారం గూర్చి పరిశీలించడానికి భారతప్రభుత్వము నియమించిన సంఘం ఆగస్టు 28న వచ్చి మూడు రోజులు రాష్ట్రంలో పర్యటించనున్నారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎన్.సి. సమంత అధ్యక్షులుగా ఉన్న ఈ సంఘం 29, 30 తేదీలలో కర్నూలు, అనంతపురం, గుంతకల్లు సందర్శిస్తారు.

కొన్ని మార్పులతో బోనస్ కమిషన్ నివేదికకు ప్రభుత్వం ఆమోదం

కార్మికనాయకుల విమర్శ: త్వరలో బిల్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 28: బోనస్‌కమిషన్ సిఫార్సులను కొన్ని ముఖ్యమైన మార్పులతో ఆమోదించేందుకు భారత ప్రభుత్వం నిన్న నిర్ణయించింది.

ఒకసంవత్సరం మిగులును బోనస్ ప్రకటనమీద మిత్రం లెక్కకట్టడంగురించి, పనివాళ్లకు బోనస్‌చెల్లింపు పద్ధతిలోను ప్రభుత్వం కొన్ని మార్పులను తలపెట్టింది.

బోనస్ నిమిత్తం రూపేణా చెల్లించాలని బోనస్ కమిషన్ సూచించగా ఒక పరిమితి దాటితే లోక్కంబడులు సెక్యూరిటీల రూపంలో, యివ్వాలని ప్రభుత్వం అభిప్రాయపడింది.

కనీసపు బోనసు విషయంలో కమిషన్ నిర్ణయాన్ని ప్రభుత్వం సవరించడలచలేదు. మిగులులో నూటికి 60 వంతులు బోనసుగా పంచవచ్చునని బోనస్ కమిషన్ వారు అభిప్రాయపడ్డారు. ఏడాదిసరాసరి వేతనం, కరువుభత్యం లెక్కకట్టి అందులో నూటికి నాలుగువంతులుకాని, 40 రూపాయలుకాని—ఈ రెండింటిలో ఏది యెక్కువ మొత్తమైతే అది కనీసపు బోనసుగా పేర్కొన్నది. నూటికి 20 వంతులు గరిష్ఠ పరిమితిగా నిర్ణయించింది.

కమిషన్ సిఫారసులకుమించి ఎక్కువబోనసు ఏ కంపెనీ అయినా యివ్వదలచితే శుభ్రంగా నిశ్చేష్టవ్యక్తీయంగా యివ్వవచ్చునని కూడా భారతప్రభుత్వం అభిప్రాయపడింది.

కమిషన్ సిఫారసులను ప్రభుత్వంవారు నిన్న అత్యున్నతస్థాయిలో పరిశీలించారు. తమ సవరణలను జోడించి కమిషన్ సిఫారసులను అమలుపరచేందుకు లగు బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి నిశ్చయించారు. 1961 లో ప్రభుత్వము ఈ త్రైపాక్షిక సంఘాన్ని (బోనస్ కమిషన్‌ను) నియమించారు. శ్రీ ఎస్. ఎల్. మెహర్ దీనికి అధ్యక్షుడు. ఈ సంవత్సరారంభంలో కమిషన్‌వారు నివేదిక అందజేశారు. ప్రయివేట్ యజమానుల ప్రతినిధి మాత్రం ఆమోదాన్ని వ్యాఖ్యలు చేశారు.

లభ్యమయ్యే మిగులును లెక్కకట్టేటప్పుడు (సత్యభేదు పన్నులు, పునరుద్ధరణ న్యాయం ముందు ఇర్పుల క్రింద లెక్కకట్టాలని, ముందు ఖర్చుక్రింద పెట్టుబడిపై ప్రతిఫలం, చెల్లించబడిన మూలధనాని కయితే నూటికి 8.5 వంతులకు తక్కువ లేకుండాను, రిజర్వులకయితే నూటికి ఆరు వంతులకు తక్కువ కాకుండాను వుండాలని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రభుత్వం చేసిన మార్పులిలా:

లభ్యమయ్యే మిగులును లెక్కకట్టేటప్పుడు (సత్యభేదు పన్నులు, పునరుద్ధరణ న్యాయం ముందు ఇర్పులు (ప్రయర్ ఛార్జి) క్రింద మినహాయించబడుతవి. పారిశ్రామికాభివృద్ధికి పన్నుల విషయంలో యిచ్చిన సదుపాయాలు కూడా ఈ లెక్క క్రిందకు వస్తుంది.

ముందు ఖర్చుక్రింద పెట్టుబడిపై అనుమతించే ప్రతిఫలం ఇలాపుంటుంది (లభ్యమయ్యే మిగులను లెక్కకట్టడానికి ముందు ఈ మొత్తం మినహాయించ వీలగునని గమనించదగును) (ఎ) ప్రిఫరెన్స్ షేర్లపై చెల్లించదగు నిరాం రేటు (బి) చెల్లించబడిన సాధారణ మామూలు షేర్లధనం అయితే నూటికి 8.5 వంతులు బ్యాంకులవయితే నూటికి 7.5 వంతులు, (సి) సాధారణంగా రిజర్వులపైనైతే నూటికి ఆరువంతులు, బ్యాంకులవయితే నూటికి ఐదువంతులు.

(3) ఒక పరిమితి దాటితే బోనసు సెక్యూరిటీలరూపంలో లేదా పెట్టుబడి రూపంలో చెల్లించడం విషయమై కార్మిక సంఘాలతో సహా అన్ని పక్షాలతోను, అవసరమైతే త్రైపాక్షిక చర్చల ద్వారా నిర్ణయించవగును.

వెనకమంచి కూడా లెక్కకట్టి బోనసు చెల్లించాలని కమిషన్ చేసిన సిఫారసును కూడా ప్రభుత్వం మార్చింది.

ఉభయపక్షాలు అగ్రిమెంట్ ద్వారా కాని, సంప్రదింపుల ద్వారా కాని ఏ లేదీనుంచి బోనసు అమలులో రావాలో నిర్ణయించుకొంటే దానిని పాటించవలసి వుంటుంది.

ఇతర సందర్భాలలో వివాదం లేదనిపిస్తే, లేదా సాగుతున్నప్పుడు 1962 క్యాలండర్ సంవత్సరంలో అక్కౌంటింగ్ సంవత్సరం తేదీ దేనినైనా లెక్కలోకి తీసుకొనవలసి వుంటుంది. ఇతర సందర్భాలలో 1963 క్యాలండర్ సంవత్సరంలో ఏతేదీనైనా లెక్కలోకి తీసుకొనవలసి వుంటుంది.

డాంగే విమర్శ

బొంబాయి, ఆగస్టు 27: బోనస్ కమిషన్ నివేదికపై భారత ప్రభుత్వం నిర్ణయాలు చూడగా పెట్టుబడిదారీ సర్కారులపై ప్రభుత్వం మొగ్గిపట్టు తోస్తున్నదని అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, భారత్ కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఏ. డాంగే నేడొక ప్రకటనలో విమర్శించారు. శ్రీ డాంగే బోనస్ కమిషన్ సభ్యుడు కూడా.

నివేదికలోకంటె నిక్కచ్చగా యిస్తాడు యున్నప్పుడు బోనసు అగ్రిమేంటుకు ఎసరెట్టే ప్రయత్నంచేసినా సమ్మెలు పరంపరగా జరుగుతవని శ్రీ డాంగే ఒక బహిరంగసభలో పక్కాణించారు.

కార్మికులకు న్యాయమైన బోనసు లభించాలనే ఉద్దేశంతో బోనస్ కమిషన్ విచారణ సందర్భంలో యజమానుల కోర్కెలు పెక్కింటికి కార్మిక ప్రతినిధులు అంగీకరించారని, కాని ప్రభుత్వంవారు యజమానులు కోరిన ప్రయోజనాలకంటె హెచ్చుదానం చేశారని శ్రీ డాంగే వెల్లడించారు.

జి. డి. అంబేకర్ విమర్శ

భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ జి. డి. అంబేకర్ న్యూఢిల్లీలో గురువారంనాడు ఒక ప్రకటనచేస్తూ బోనస్ కమిషన్ సిఫారసులను ఏవిధంగానూ మార్చకుండా వుండవలసిందన్నారు. ప్రభుత్వం నిర్ణయంవల్ల కనీసపు బోనసులప్పు మరేమీ దక్కేటట్లు లేదంటూ దేశంలో తీవ్రమైన కార్మిక అశాంతి తప్పదన్నారు.

ఏ. కె. గోపాలన్ విమర్శ

కమ్యూనిస్టు నామధేయ నాయకుడు శ్రీ ఏ. కె. గోపాలన్ ప్రభుత్వం నిర్ణయం అభివృద్ధి నిరోధకమన్నారు. ప్రభుత్వపు నిర్ణయాలను కార్మికులు సమైక్యంగా ఎదిరించగలరన్నారు.

ప్రభుత్వ సంస్థలు

ప్రయివేట్ రంగంతో పోటీపడి ప్రభుత్వ శాఖచే నిర్వహించబడని ప్రభుత్వ స్వామిత్వ రంగ సంస్థలకుకూడా బోనస్‌పథకం వర్తించగలదు.

విద్యాకేంద్రానికి కీ॥ శే॥ కెనెడీ పేరు

ఆలిఘర్ విశ్వవిద్యాలయం నిర్ణయం

ఆలిఘర్, ఆగస్టు 27: ఆలిఘర్ ముస్లిం విశ్వవిద్యాలయం అధికారులు, తాము నిర్వహిస్తున్న జనరల్ ఎడ్యుకేషన్ కేంద్రం భవనానికి అమెరికా మాజీఅధ్యక్షుడు కీ. శే. కెనెడి పేరు పెట్టాలని నిశ్చయించారు. రు 25 లక్షల ఖర్చుతో ఈ భవనం నిర్మిస్తారు. ఫోర్డు ఫౌండేషన్‌వారు దీనికి గ్రాంటు ఇచ్చారు.

కీ. శే. కెనెడి పేరు పెట్టాలని నిర్ణయించే ముందు ఆయన సోదరుడైన రాబర్ట్ కెనెడీ (అమెరికా అటార్నీజనరల్) ని విశ్వవిద్యాలయంవారు సంప్రదించారు, ఇలా తమ సోదరుడిపేరు పెడుతున్నందుకు తమ కుటుంబం తరపున రాబర్ట్ కెనెడీ కృతజ్ఞత తెలిపారు.

సర్దార్ స్వరణ్‌సింగ్

కాబూల్, ఆగస్టు 27: భారత విదేశాంగ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేడు ఇచ్చటకు వచ్చారు. ఇచ్చట ఆయన రెండురోజులు వుంటారు.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 35

Applications are invited for undermentioned posts. Age as on 1.1.64 must be within the prescribed age limits. Relaxable for Government servants, except where otherwise specified. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates and upto 45 years for displaced persons from East Pakistan migrated on or after 1.1.64. No relaxation for others save in exceptional circumstances and will in no case be relaxed beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelope for each post at least of size 23 x 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bona fide displaced persons from East Pakistan migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview. Closing date for receipt of applications with treasury receipt or crossed Indian Postal Order for Rs. 7.50 p (Rs. 1.87 p for Scheduled Castes and Scheduled Tribes) 28th September, 1964 (12th October, 1964 for applicants from abroad).

Post at S. No. 4 temporary but likely to be made permanent. Posts at S. Nos. 1, 2, 3, 5, 6, 7, 8, 10, 11, 12 and 13 temporary but likely to continue. Post at S. No. 9 temporary but likely to continue for 3 years.

Post at S. No. 4 reserved for Scheduled Tribes; post at S. No. 10 reserved for Scheduled Castes/Scheduled Tribes; if such suitable candidates available, otherwise treated as unreserved.

1. ONE NAVAL ARCHITECT, DEPARTMENT OF LIGHT-HOUSES AND LIGHTSHIPS, MINISTRY OF TRANSPORT. Pay Rs. 900—40—1100—50—1300. Age 50 years and below. Qualifications essential (i) Degree in Naval Architecture from a recognised University or equivalent; (ii) About five years practical experience in repairs, construction and design of ships in building or ship repair-yards, any such practical training during the period of the degree course being included in the period of practical experience specified; (iii) Should have held a position of responsibility in such yards for at least two years.

2. ONE CHIEF RESEARCH OFFICER (GRADE II) (MODEL ENGINEERING), CENTRAL WATER AND POWER RESEARCH STATION, POONA, MINISTRY OF IRRIGATION AND POWER. Pay Rs. 700—50—1250. Age 45 years and below. Qualifications essential (i) Degree in Civil Engineering from a recognised University or equivalent; (ii) Training in Experimental Stress Analysis; (iii) About five years' experience in Structural Analysis by models and the structural designs connected with River Valley Projects.

3. ONE ASSISTANT EXECUTIVE ENGINEER (MECHANICAL), DEPARTMENT OF LIGHT-HOUSES AND LIGHTSHIPS, MINISTRY OF TRANSPORT. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 30 years and below. Qualifications essential (i) Degree in Mechanical Engineering from a recognised University; (ii) About two years' experience in Workshops; (iii) Ability to handle and erect Workshop Machinery; (iv) Some experience in the installation and maintenance of internal combustion engines, generators, motors and other electrical machinery.

4. ONE ASSISTANT MANAGER (TRAINING) IN THE INDIAN ORDNANCE FACTORIES SERVICE, CLASS I. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 40 years and below. Qualifications essential (i) Degree in Mechanical Engineering from a recognised University or equivalent; (ii) Adequate teaching experience.

5. ONE FOREMAN GENERAL IN THE INDIAN BUREAU OF MINES. Pay Rs. 435—20—475—25—575. Age 30 years and below. Qualifications essential (i) Diploma in Mechanical/Automobile/Electrical Engineering or equivalent; (ii) About five years' experience in a responsible supervisory capacity in any big repair/manufacturing workshop.

6. ONE SOIL CONSERVATION OFFICER (FORESTS), SOIL CONSERVATION RESEARCH DEMONSTRATION AND TRAINING CENTRE, DEHRA DUN. Pay Rs. 700—50—1250. Age 40 years and below. Qualifications essential (i) Diploma of Superior Forest Service Course, Dehra Dun or Degree in Forestry of a recognised University; (ii) About five years' experience in soil conservation work with special reference to forestry.

7. ONE DEPUTY DIRECTOR (MORICULTURE), CENTRAL SERICULTURAL RESEARCH STATION, BERHAMPORE (WEST BENGAL). Pay Rs. 700—40—1100—50/2—1250. Age 40 years and below. Qualifications essential (i) Master's degree in Botany or Agricultural Botany or Agriculture with specialisation in Plant Breeding and Genetics of recognised University or equivalent or Associateship of I.A.R.I. in Plant Breeding and Genetics; (ii) About seven years' research experience in Plant Breeding and Genetics as evidenced by published papers.

8. ONE HORTICULTURIST-CUM-FRUIT BREEDER, REGIONAL FRUIT RESEARCH STATION, MASHOBRA, HIMACHAL PRADESH. Pay Rs. 630—40—750/40—950/50—1200. Age 40 years and below. Qualifications essential (i) M.Sc., in Botany or Agricultural Botany or Agriculture or Horticulture or Associate I.A.R.I. in Horticulture or in Genetics and Plant Breeding, or equivalent; (ii) About seven years' research experience in Horticulture including breeding and propagation of fruit trees, with special reference to temperate fruits, as evidenced by published papers.

9. ONE SENIOR RESEARCH ASSISTANT, INDIAN AGRICULTURAL RESEARCH INSTITUTE, NEW DELHI. Pay Rs. 325—15—475—EB—20—575. Age 30 years and below. Qualifications essential (i) M.Sc. in Chemistry or Technology or Associate I.A.R.I. in Soil Science and Agricultural Chemistry with specialisation in Organic Chemistry, or equivalent. (ii) Analytical experience in trace elements of Plants, particularly oils.

10. ONE ASSISTANT DIRECTOR, DEEP SEA AND OFF-SHORE FISHING STATION, VISAKHAPATNAM, MINISTRY OF FOOD AND AGRICULTURE. Pay Rs. 400—40—800—50—950. Age 35 years and below. Qualifications essential (i) Master's Degree in Zoology or Marine Biology or Oceanography or Chemistry of a recognised University; (ii) About three years' experience in Marine Fisheries of which one year must be practical experience in sea fishing.

11. ONE ASSISTANT ECONOMIC STATISTICIAN, DIVISION OF AGRICULTURAL ECONOMICS, INDIAN AGRICULTURAL RESEARCH INSTITUTE. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 35 years and below. Qualifications essential (i) Master's or equivalent Honours Degree in Statistics or Mathematics (with Statistics) of a recognised University. *OR* Degree with Statistics or Mathematics of a recognised University followed by at least two years' training in Advanced Statistics at a recognized Statistical Institute; (ii) About three years' experience in the application of modern statistical techniques to problems of Agricultural Research.

12. ONE ASSISTANT AGRICULTURAL ECONOMIST IN THE CENTRAL ARID ZONE RESEARCH INSTITUTE, JODHPUR, MINISTRY OF FOOD AND AGRICULTURE. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 30 years and below. Qualifications essential (i) Master's Degree in Economics or Agricultural/Rural Economics or M.Sc. (Agriculture) in Agricultural Economics from a recognised University, or equivalent; (ii) About two years' experience in the field of Agricultural Economics including experience of field survey and statistical analysis.

13. ONE LADY ASSISTANT LECTURER IN SECRETARIAL PRACTICE, WOMEN'S POLYTECHNIC, DELHI ADMINISTRATION, DELHI. Pay Rs. 375—25—500—30—590—EB—30—650. Age 35 years and below. Qualifications essential (i) Master's Degree in Commerce with Secretarial Practice/Business Management as a subject, or equivalent; (ii) Experience of teaching Secretarial Practice/Business Management and/or Secretarial experience in a firm of repute or Government/semi-Government office.

CORRIGENDUM

ONE SENIOR INSTRUCTOR, TECHNICAL TRAINING CENTRE, KAKRAPAR UNDER THE CENTRAL WATER AND POWER COMMISSION.

In partial modification of Commission's advertisement No. 31, item 2 dated 1-8-64, it is notified for general information that the number of posts has been increased from one to four. Other conditions remain unchanged. Closing date extended to 14th September, 1964.

DA X (26)/64



ఇండియాలో టైరుల ఉత్పత్తిలోగల ధీర్ఘానుభవంతో ఎక్కువ బరువుతో సుదూరం ప్రయాణం చేయడానికి అనువైన హైవే ట్రక్కు, మరియు బస్సు టైరులను డన్‌లప్ రూపొందించింది. రీట్రెడ్ చేయకమునుపే చాలా మైలేజి నివ్వడమేగాక అనేకసార్లు రీట్రెడ్ చేయడానికి వీలైన కేసింగ్ దీనికి వున్నందున, ప్రయాణం చేసిన మైళ్లకు సగటు ధర లెక్కకట్టుకుంటే, ఇది చాలా తక్కువ ధరకు గిట్టుబాటు కాగలదు.



డన్‌లప్ హైవే

ఎక్కువ బరువుతో ఎక్కువ దూరం నడిచేవి

DGC 29 TEL

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ శ్రావణ బ॥ సప్తమి 1964 సం॥ ఆగస్టు 29 శనివారం శ॥ సప్తమి వె. 3-44; భరణి వ. 9-38; వర్జ్యం రా. 9-4 ల 10-36 కు.

బ॥ అష్టమి ఆగస్టు 30 ఆదివారం ఆ॥ అష్టమి రా. 1-43; కృత్తిక వ. 8-31; వర్జ్యం రా. 11-39 ల 1-10 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథములు కెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ శ్రావణ బ॥ సప్తమి
శనివారం

జాన్సన్ ; హంఫ్రీ

అమెరికాలో నవంబరు ఎన్నికలకు ఇక పూర్తిఎత్తున ప్రచారం ఆరంభమవుతుంది. రిపబ్లికన్ పార్టీలాగానే డెమోక్రెటిక్ పార్టీకూడా అమెరికా అధ్యక్షపదవికి తన అభ్యర్థిని ఎంచుకుంది. అయితే ఈ ఎన్నిక రిపబ్లికన్ అభ్యర్థిఎన్నిక అంత గలభాతో జరగలేదు; తాపీగా జరిగిపోయింది. ఇక్కడే ఈ రెండు ప్రధానరాజకీయపక్షాలకు ఇప్పుడున్న తేడా విశద మవుతున్నది.

రిపబ్లికన్పార్టీ మహాసభలో అభ్యుదయవాదులకు పరాజయం సంభవించింది; అభివృద్ధి నిరోధకులు విజయం సాధించారు. డెమోక్రెటిక్ పార్టీ మహాసభలో మధ్యమ మార్గీయులకు విజయం లభించింది; ప్రతీపవాదులు అపజయం పొందారు.

ఈ జయాపజయాలలో తేలుతున్న విషయం ఇది: రిపబ్లికన్ పార్టీలో కెనెడీ "నూతన సరిహద్దుల" వాదం తిరస్కరింప బడింది; డెమోక్రెటిక్ పార్టీ మహాసభలో స్వల్పమైన మార్పులతో దాన్ని అంగీకరించడం జరిగింది. అంటే ఇప్పుడు అమెరికా చరిత్రలో అభ్యుదయానికీ, అభ్యుదయ వ్యతిరేకతకు ఒక విధమైన ఘర్షణ ఆరంభమైందన్నమాట. దీనిఫలితం నవంబరు ఎన్నికలలో స్పష్టపడుతుంది.

అమెరికాలోని అభ్యుదయ వ్యతిరేకశక్తికి "గోల్డ్ వాటరిజం" ప్రతీక; ఇది "మెకార్థిజం" కన్నా ఘోరమైంది. మెకార్థీ అమెరికా అధ్యక్షపదవిని చేజిక్కించుకొని తన అభ్యుదయ వ్యతిరేక విధానాలను, జాతి విధానాలుగా ప్రభుత్వ విధానాలుగా చేయాలని పెట్టుకోలేదు; గోల్డువాటర్ పక్షీయులు పెట్టుకున్నారు. అందువల్లనే అమెరికాలో రాజకీయపరిస్థితి ఇప్పుడు విషమావస్థలో పడిపోయింది.

శ్రీ జాన్సన్ ఇప్పుడు డెమోక్రెటిక్ పార్టీతరఫున ఉపాధ్యక్షపదవికి అభ్యర్థిగా రాబర్ట్ కెనెడీవంటి వారిని (అంటే నూతన సరిహద్దుల వాదంలో తీవ్ర ధోరణివారినిగాక) సెనెటర్ హంఫ్రీవంటి అభ్యుదయ మితవాదిని ఎన్నిక చేయడంచేత ఆయన మధ్యేమార్గాన్ని అనుసరించడానికి నిశ్చయించుకున్నట్లు విశదమవుతున్నది. ఈ విధంగా సెనెటర్ హంఫ్రీని ఎన్నిక చేయడానికి రెండు కారణాలు వున్నాయి. (1) అనుభవం (2) నవంబరు ఎన్నికలలో విజయసాధన సంకల్పం.

నవంబరు ఎన్నికలలో శ్రీ జాన్సన్ విజయం పొందలేని పక్షంలో అమెరికా రాజకీయాలలో వర్తమాన భవిష్యత్తులు మూలపడి వాటిని 'గతం' ఆక్రమించుకుంటుంది. అందుకే అమెరికాలో అభ్యుదయకాముకులందరు నవంబరు ఎన్నికలలో శ్రీజాన్సన్ విజయాన్నే కోరుతున్నారు. అందుకే శ్రీ జాన్సన్ అమెరికాలో అధిక సంఖ్యాకవర్గాలకు నచ్చే మధ్యమమార్గాన్ని అనుసరించడంలో తనకు తోడ్పడగలవారిని దగ్గరకు తీస్తున్నారు.

అమెరికాలో ఇప్పుడు కెనెడీ వాదానికీ, గోల్డ్ వాటర్ వాదానికి మధ్య సాగుతున్న సంఘర్షణకి పౌరహక్కుల వ్యవహారం ప్రధాన రంగభూమి అవుతున్నది. తాను దేశాధ్యక్షుడుగా ఎన్నిక అయితే, పౌరహక్కుల శాసనాన్ని తు. చ. తప్పకుండా అమలుజరుపుతానని గోల్డ్ వాటర్ అంటున్నా అతని వెనుకవున్న శక్తులు అందుకు పూర్తిగా వ్యతిరేకంగా పనిచేస్తున్నాయి. డెమోక్రెటిక్ పార్టీలో కూడా ఇటువంటి ప్రతీపశక్తులు లేకపోలేదు; అయితే రిపబ్లికన్ పార్టీలోనూ అభ్యుదయశక్తులు వున్నాయి. ఎన్నికలలో ఈ రకం బలాబలాలు తటస్థమై నిలిచే సావకాశం కన్పిస్తుంది.

ఏమైనా అమెరికా చరిత్రలో నవంబరునెలలో జరిగే ఎన్నికలు చాలా ప్రధానమైనవి. ఈ విషయాన్ని ఒక్క అమెరికన్లేగాక, సకల ప్రపంచం గుర్తించింది; అమెరికా ప్రతీపమార్గానికి మళ్లుతుందా? లేక గూజ్ వెల్టు, ట్రూమన్, కెనెడీలు దిద్దిన అభ్యుదయ మార్గాన్నే అనుసరిస్తుందా? ఇదే ఇప్పుడు ప్రశ్న. ప్రపంచం అంతా అమెరికా అభ్యుదయ మార్గాన్ని అనుసరించాలనే కోరుతున్నది. శ్రీ జాన్సన్ జయిస్తేనే ఇది సాధ్యం అవుతుంది. అందుకే వారి విజయాన్ని సమస్త సభ్యతా ప్రపంచము ఆకాంక్షిస్తున్నది.

పాక్ యాత్రకు జయప్రకాశ్ సంకల్పం

సర్వోదయవర్గాల ఆశ్చర్యం

నాగపూర్, ఆగస్టు 27: శ్రీ జయప్రకాశ్ నారాయణ్ పెట్టుకున్న పాకిస్తాన్ యాత్రపట్ల ఆచార్య భావేకు సన్నిహితులైన సర్వోదయ వర్గీలవారు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ఈ నిర్ణయం చేసుకునేముందు శ్రీ జయప్రకాశ్ ఈ విషయంపై ఆచార్య భావేతో చర్చించలేదని, సర్వోదయ సమాజ్‌వారు ఆయన్ను పాకిస్తాన్‌కు వెళ్లి రావలసిందని కోరలేదనిగూడా చెబుతున్నారు.

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, శ్రీఅయూబ్‌ల సమావేశం నిర్ణయమైనప్పుడు శ్రీ జయప్రకాశ్ ఈ యాత్రకు అర్థం లేదంటున్నారు.

అంతేగాక ఈ పరిస్థితిలో శ్రీజయప్రకాశ్ నారాయణ్ పాకిస్తాన్‌కు పోవడంవల్ల మేలు కన్న చెరుపు అధికంగా జరుగుతుందని ఆచార్య భావేగూడా భావిస్తున్నట్లు వీరు చెబుతున్నారు.

రాష్ట్రాలలో విద్యుత్తు సంబంధించిన చట్టాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 25: రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకును విద్యుత్తు సంబంధించి శాసించుచున్న చట్టాలు పరిశీలించేందుకు 7 గురు సభ్యులతో ఒక పరిశీలక బృందాన్ని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎస్. ఎస్. ఏరిసు ఈ బృందానికి అధ్యక్షులుగా నియమితులైనారు.

చిన్న పత్రికల పరిస్థితి

ప్రశ్నావళి జారీ

న్యూఢిల్లీ, ఆగస్టు 27: చిన్నపత్రికల పరిస్థితినిగూర్చి వివరణ చేయడానికి కేంద్ర ప్రభుత్వం నియమించిన వివరణ సంఘం ప్రశ్నావళి జారీచేసింది.

దేశంలో దినపత్రికలు గాక, ఇంకా ఇతర రకాల పత్రికలుగాని క్షీణించిన 6 వేల దాకా వున్నాయి.

1964 సెప్టెంబర్ 30 లోగా జవాబులు పంపాలి.

అంగబలం విభాగం సృష్టికి ప్రణాళికా సంఘం ఆలోచన

న్యూఢిల్లీ, ఆగస్టు 27: అంగబలం సర్వేలు, శిక్షణ వినియోగాలకు సంబంధించిన విషయాలలో కేంద్ర సమన్వయ సంస్థగా ఒక అంగబలం విభాగాన్ని ఏర్పాటు చేయాలని ప్రణాళికాసంఘం ఆలోచిస్తున్నది.

ఆర్థికాభివృద్ధిని త్వరితగతిని సాధించటానికి అవసరమైన ముఖ్యమైన సాధనాలలో ఒకటి సుశిక్షిత మానవశక్తి అని భావిస్తున్నందున ప్రణాళికా రచయితలు శిక్షణ కార్యక్రమాల కొరతను, వాటి లోటుపాట్లను తొలగించే మార్గాలను అన్వేషిస్తున్నారని తెలుస్తున్నది.

మానవశక్తి డైరెక్టర్లవ్యవస్థ, ప్రయోగ మానవశక్తి పరిశోధనాసంస్థ జరిపిన పరిశోధనలు, వివిధ ప్రాతిపదికసంస్థలు జరిపిన సమానా పరిశోధనలు ఈ విషయంలో ఇంతవరకు ప్రణాళికాసంఘానికి సహాయపడుతూ ఉన్నాయి.

రాష్ట్రప్రభుత్వాలు, ప్రభుత్వ, ప్రయివేటురంగాలలోని సంస్థలయొక్క పంచవర్ష ప్రణాళికావసరాలకు సంబంధించిన ఇతర సంస్థలయొక్క మానవశక్తి శిక్షణా కార్యక్రమాలను పదానిపెట్టి చూస్తూఉండటానికి ఒక పూర్తిస్థాయి మానవశక్తి విభాగం అవసరమని ప్రణాళికా రచయితలు భావించారు.

ఉన్నతస్థాయి సంఘంగా నిపుణులు, దేశీయవేత్తలు, అధికారులతోకూడిన జాతీయ సంఘం ఏర్పడుతుందని భావిస్తున్నారు.

అంగబలం విభాగం ఏర్పడులని ప్రతిపాదించినది ప్రణాళికాసంఘం సభ్యుడు డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు అని భావించబడుతున్నది. ఆయన రాబోవు వారాల్లో రాష్ట్రాల మానవశక్తి ప్రణాళికాధికారులతో, ప్రభుత్వరంగంలోని సంస్థల ప్రతినిధులతో మంతనాలు జరుపుతారు.

పౌష్టికాహారం ప్రాధాన్యం

సలహాసంఘ సమావేశంలో సుశీలానయ్యర్ ప్రసంగం

బొంబాయి, ఆగస్టు 26: ప్రజలకు, ముఖ్యంగా పిల్లలకు, పుష్టికరమైన ఆహారం లభింపజేయటానికి తీవ్ర ప్రయత్నాలు అవసరమని కేంద్ర ఆరోగ్యమంత్రి సుశీలానయ్యర్ నేడిక్కడ అన్నారు.

దేశీయ పౌష్టికాహార సలహాసంఘం 4 వ సమావేశంలో ఉపన్యసిస్తూ డా. సుశీలా నయ్యర్ బడిపిల్లలకు బడులలో మధ్యాహ్న భోజనం ఏర్పాటుచేయటం అవసరమనికూడా అన్నారు.

బడులలో ఏర్పాటుచేసే భోజనం పిల్లలకు ఇంటివద్ద లభించే భోజనంలోని లోటును భర్తీచేసేదిగా వుండాలనీ, పిల్లలకు పాలు సరఫరాచేయటం ప్రధానంగా ఎంచాలని ఆమె అన్నారు.

సమితి శిశు సహాయకసంస్థ, ప్రపంచ ఆరోగ్యసంస్థ, ప్రపంచ ఆహారసంస్థల సహాయంతో పౌష్టికాహార సరఫరా కార్యక్రమం ఒకటి దేశం మొత్తంమీద 222 బ్లాకులలోని సమాజాభివృద్ధిశాఖచే అమలు జరుపబడుతున్నదని ఆమె చెప్పారు.

సమితి శిశు సహాయకసంస్థ నిర్వహించే పాల సరఫరా కార్యక్రమాన్ని పౌష్టికాహార కార్యక్రమంతో సంఘటితపరచి, మహిళాసమితులద్వారా, బాలవాడలద్వారా అమలు జరపవలసికూడా ఆమె అన్నారు. ప్రతిచోటా కూరగాయలు, పళ్ళు ఎక్కువగా పండించాలనీ, పాలు ఎక్కువగా లభించేటట్టు చూడాలనీ అంటూ, గ్రామాలలో పాఠశాల ఆవరణలోనే కూరగాయలువగైరా పండించి, పిల్లలకు మధ్యాహ్న భోజనాలకు వినియోగించుకోవచ్చునన్నారు.

పారిశ్రామికసంస్థలు నడిపే కాంటీన్లలో కార్మికులకు రోజుకొక్క పౌష్టికాహారభోజనం ఉచితంగాగాని, చవకగాగాని సమకూర్చితీరవలసిందేనని కేంద్ర ఆరోగ్యమంత్రి సుశీలానయ్యర్ నేడిక్కడ అన్నారు.

పరిశ్రమకు సంస్థలు నడిపే కాంటీన్లలో కార్మికులకు రోజుకొక్క పౌష్టికాహారభోజనం ఉచితంగాగాని, చవకగాగాని సమకూర్చితీరవలసిందేనని కేంద్ర ఆరోగ్యమంత్రి సుశీలానయ్యర్ నేడిక్కడ అన్నారు.

దేశీయ పౌష్టికాహార సలహాసంఘం 4 వ సమావేశంలో ఉపన్యసిస్తూ డా. సుశీలా నయ్యర్ బడిపిల్లలకు బడులలో మధ్యాహ్న భోజనం ఏర్పాటుచేయటం అవసరమనికూడా అన్నారు.

ఈ నిషేధంవల్ల అయుధాలపోటీ, అణ్వాయుధాలను నిల్వచేయటం ఆగిపోగలవని శ్రీ నెహ్రూ అన్నారు.

భారతదేశం తనకు అణుశక్తి రంగంలోగల శక్తి సామర్థ్యాలను శాంతివిరుద్ధ ప్రయోజనాలకై ఎన్నడూ వినియోగించరాదని నిశ్చయించుకొన్నదని శ్రీ నెహ్రూ ఈ సందర్భంలో ఉద్ఘాటించారు.

పాటవ పరీక్షల పాక్షిక నిషేధాన్ని భూగర్భంలో పరీక్షలకుకూడా వర్తింపచేయాలని శ్రీ నెహ్రూ కోరారు.

అణ్వాయుధాల వ్యాప్తిపై నిషేధం

ఒడంబడిక త్వరలో కుదుర్చుకోవాలని భారత్ సూచన

జినీవా, ఆగస్టు 28: అణ్వాయుధాల వ్యాప్తి నిషేధించే ఒడంబడికను వీలైనంత త్వరలో చేసుకొనటం అవసరమని ఇక్కడ జరుగుతున్న 17 దేశాల నిరాయుధీకరణ సమావేశంలో భారత దేశం కోరింది.

అణ్వస్త్ర పాటవపరీక్షల పాక్షిక నిషేధం తర్వాత ఇటువంటి నిషేధానికి అంగీకరించటం సముచితంగా వుంటుందనీ, ఇందులో కూడా అన్నిదేశాలూ చేరాలన్నుచేసే సావకాశం వుండాలనీ భారత ప్రతినిధి ఆర్. కె. నెహ్రూ అన్నారు.

రైతులకు 15 వేల పంపుసెట్లు

ముఖ్యమంత్రి వెల్లడి

గూడూరు, ఆగస్టు 28: మైనర్ ఇరిగేషన్ పథకాలక్రింద రైతులకు 15 వేల పంపుసెట్లు మంజూరుచేయ దలపెట్టామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

మొన్న ఇక్కడ మంచినీటి పథకానికి ప్రారంభోత్సవం జరిపిన సందర్భంగా, తిరుకు జరిపిన సన్మానానికి సమాధానమిస్తూ, ముఖ్యమంత్రి యింకా ఇలా అన్నారు: "మైనర్ ఇరిగేషన్ పథకాలక్రింద పంపుసెట్లను మంజూరు చేయడానికి ప్రాధాన్యత యివ్వబడినది.

అంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటినుండి ప్రాజెక్టులనిమిత్తము ఎంతో ఖర్చుపెట్టాము. నాగార్జునసాగర్‌కు రు 78 కోట్లు ఖర్చయింది. ఇంకా 60 కోట్లరూపాయలు ఖర్చుపెట్టనిదే ఫలితం కనుపించదు. ఈ విషయమై యిటీవలే నేను కేంద్రంలో మాట్లాడాను. ఆంధ్రప్రదేశ్‌కు యివ్వవలసిన ద్రవ్యం త్వరత్వరగాయిస్తే, కొన్నిలక్షలఎకరాల భూమి సాగుకాగలదని హెచ్చరించాను.

ఆహారధాన్యాల నిల్వలను ప్రకటించమని రైతులను తొరినాము. చాలా 'స్టాకు' బయటకు వచ్చింది. ఇంకా చాలా రావలసివుంది. రెండువేలలు దాటితే ఆహారసమస్య తీరిపోగలదు.

గూడూరు రైల్వే 'అండర్‌బ్రిడ్జి' విషయంలో మునిసిపాలిటీవారు ఎస్టిమేట్ తయారుచేసి వుంచాలి. సకాలంలో దానిని చేపట్టడానికి వీలుంటుంది. తిరుపతి యాత్రికులకు సత్రం విషయంలో నేను శ్రద్ధతీసుకుంటాను."

గూడూరులోని 17 వార్డులలో వార్డుకొక్కటి చొప్పున, అందరికీ అందుబాటులో వుండునట్లుగా చౌకదుకాణాలు ఏర్పాటు చేయించాలనీ, గూడూరు ఏర్పేడురోడ్‌లో 84 వ మైలుదగ్గర 'అండర్‌బ్రిడ్జి'ని నిర్మింపజేయాలనీ పురపాలక సంఘంవారు ముఖ్యమంత్రికి సమర్పించిన స్వాగత వినతి పత్రంలో విజ్ఞప్తిచేశారు. (స్వ. వి.)

ఆహారధాన్యాలకు మరో పి.ఎల్. 480 ఒప్పందం

అమెరికా సుముఖంగా ఉన్నట్లు పాటిల్ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 27: భారత్‌కు ఆహారధాన్యాలను రవాణా చేయటానికి మరో పి. ఎల్. 480 ఒప్పందాన్ని చేసుకునేందుకు అమెరికా సుముఖంగా ఉన్నదని కేంద్ర రైల్వే మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ కాంగ్రెసు ఎం. పి. లకు చెప్పినట్లు తెలుస్తున్నది.

నాలుగేళ్ళ వ్యవధికి 2 కోట్ల టన్నుల ఆహారధాన్యాల దిగుమతికి రెండవ పి. ఎల్. 480 ఒప్పందం చేసుకోవటం వాంఛనీయమని శ్రీ పాటిల్ అభిప్రాయపడ్డారు.

మరో పి. ఎల్. 480 పద్ధతిని చేసుకోవాలా, ఆ ఒప్పందం 2 కోట్ల టన్నుల దిగుమతికి జరగాలా అనే విషయాన్ని భారత ప్రభుత్వం నిర్ణయించుకోవలసి ఉన్నదని ఆయన చెప్పారు. భారత ఆహార అవసరాలకు సాయపడేందుకు అమెరికా 'అత్యంత సానుభూతి'ని కలిగి ఉన్నదని ఆయన తెల్పారు.

ప్రస్తుతం రాజధానిలోఉన్న సుమారు 35 మంది కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

అమెరికా వెళ్లేముందు తాము ప్రధానితో, ఆహార, వ్యవసాయమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంతో సంప్రతింపులు జరిపామని శ్రీ పాటిల్ తెలియచేశారు.

పోర్టుబ్లెయిర్

పోర్టుబ్లెయిర్, ఆగస్టు 27: హైతీలో తుపానుదెబ్బకు 122 మంది మరణించారని అధికారవర్గాలవారు అంటున్నారు.

ఈ తుపానువల్ల వేలకొద్దీ ప్రజలు నిరాశ్రయులైపోయారు. తోటలు, రోడ్లు నాశనమైనాయి.

వియత్నాంలో అమెరికా విధానం

రస్సెల్ విమర్శ

లండన్, ఆగస్టు 27. వియత్నాంలో అమెరికా విధానాన్ని తీవ్రంగా విమర్శిస్తూ బెర్ట్రాండ్ రస్సెల్ "టైమ్సు" పత్రికకు ఒక లేఖవ్రాశారు.

అందులో ఆయన ఇట్లా వ్రాశారు: వియత్నాం జాతీయవిముక్తి సంఘటనలో సమ్యూనిష్టులుకాని వాళ్లు అధికంగావున్నారు. వియత్నాంలో విదేశీసైన్యాలు వున్నాయంటే అవి అమెరికావి. జినీవా ఒప్పందంప్రకారం జరగవలసిన ఎన్నికలను అమెరికా జరగనీయడం లేదు. 80 లక్షలమంది ప్రజలలో వారిని నిర్బంధంలో వుంచనివిధంగా వ్యవహరిస్తున్నది తుపాకులతో కాపలాలు పెట్టింది. కుక్కలను గస్తీ త్రిప్పుతున్నది. 1962 లో గ్రామాలపై 50 వేల సార్లు విమానాలతో దాడిచేసింది. నేపాంబాంబులు, విష రసాయనాలు ఉపయోగించింది, 160 వేల మందిని హతమార్చింది. 700 వేలమందిని వికలాంగులను చేసింది. 350 వేలమంది ఖైదీలుగా పెట్టింది.

"దక్షిణ వియత్నాం ప్రభుత్వము, సైన్యం అమెరికా చేతుల్లో కీలుబొమ్మలు. వీరికి పోషణకు రోజుకు 15 లక్షల డాలర్లచొప్పున అమెరికా ఖర్చుపెడుతోంది.

"వియత్నాం అమెరికా సాగిస్తున్న ఘోరమైన యుద్ధాన్ని దురాక్రమణక్రింద సమితి ఖండించాలి."

కమ్యూనిష్టు అతివాదులు

కేంద్రసంఘం సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 27: అతివాద కమ్యూనిష్టుల కేంద్రసంఘం సమావేశంనేడు ఇచ్చట ప్రారంభమైంది. ఇది మూడురోజుల పాటు జరుగుతుంది.

ఈ సందర్భంలో వీరు కేరళ ఎన్నికలు, దేశ ఆహారస్థితి, కలకత్తాలో తాము జరుపుకొనున్న పార్టీమహాసభ మొదలైన విషయాలను గురించి చర్చిస్తారు. మాస్కోసమావేశ పరిస్థితులు, 26 కమ్యూనిస్టు పార్టీలసభ సంగతి గూడా చర్చిస్తారు.

ఈ సమావేశానికి శ్రీయుతులు సుందరయ్య, గోపాలన్, పి. రామమూర్తి, జ్యోతిబాసు, సంబూద్రిపాద్ ప్రభృతులు హాజరైనారు.

ఉత్పత్తిదార్లు, వాడకందార్లతో కూడిన సహకారసంఘాలు

ఆహారసమస్య పరిష్కారానికి శ్రీ తెన్నేటి విశ్వనాథం సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 27: ఆహారకొరత వున్నంతవరకు వుండేలాగున వుత్పత్తిదార్లు, వాడకముదార్లతో సహకారసంఘాలను ఏర్పాటుచేయాలని శాసనసభలో నేషనల్ డెమోక్రట్లు నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు ప్రభుత్వానికి సూచించారు.

ప్రస్తుతపు ఆహారక్లిష్టపరిస్థితిని, వాడకముదార్ల ఇబ్బందులను ప్రభుత్వమువారి దృష్టికి తెచ్చేందుకు ఉద్దేశించిన ప్రదర్శనలను, నిషేధించే విధానమునకు ఆయన తప్పుపట్టారు.

ఒక పత్రికా ప్రకటనచేస్తూ శ్రీ విశ్వనాథం ఇలా అన్నారు:

"ఇప్పుడు జరుగుతున్న ప్రదర్శనలు ప్రభుత్వానికి వ్యతిరేకమైనవిగాక పొయినా ప్రభుత్వమువారు వానిని నిషేధించడము వింతగావుంది.

ప్రభుత్వము, దేశంలోని అన్ని పార్టీలు ఆహారధాన్యాలు నిల్వచేయడం, దొంగవ్యాపారం జరుగుతున్నట్లు చెపుతూనేవున్నారు. ఈనిల్వ చేయడమనేది పెద్ద పెద్ద వుత్పత్తిదార్ల స్థాయిలోనేగాక, వంపిణీదార్ల స్థాయిలోకూడా జరుగుతున్నట్లు దాదాపు ఏకాభిప్రాయంవుంది. ఆహారధాన్యాలలాంటి అత్యవసరవస్తువులను నిల్వచేయుటలో బ్యాంకులు తమ పరపతి అధికారముద్వారా వీలుకల్పిస్తున్నాయనే భావం కూడావుంది. ఇల్లాంటి ఏకాభిప్రాయంవున్నప్పుడు దానిని వినియోగించుకొని అవసరమైన చర్యలు తీసుకొనడము ప్రభుత్వమునకు వరియైన మార్గము కాగలదు. ఆందోళనలవల్ల సమస్యలు పరిష్కారంగావని ప్రభుత్వము వారు అంటూవుంటారు. అయితే పోటీ ప్రదర్శనాలవల్ల రాజకీయ నాయకులు అదెన్నుచేయవల్ల కూడా సమస్యలు పరిష్కారం గావని మనవిచేస్తున్నాను. సరుకు నిల్వచేసేవారిని. దొంగ వ్యాపారము లను ప్రభుత్వము పట్టుకుంటే సమస్య పరిష్కారమౌతుంది' ప్రదర్శనములను, సభలను నిషేధించినందువలన, వారిని ధిక్కరించినవారిపై లాఠీచార్జీలవల్ల సమస్య పరిష్కారంగాదు. ఈ ధోరణిని అనుసరించినంతకాలం ప్రభుత్వము రాజకీయ పక్షాలు సహకరించుట లేదనికూడా చెప్పటకు వీలులేదు. ముందు ఈ చర్యలు తీసుకోవడము ఆ తరువాత వుత్పత్తిదార్లు, వాడకముదార్లతో కూడిన సహకార సంఘాలను ఏర్పాటుచేయడం అవసరం."

మచిలీపట్నం మునిసిపాలిటీ

హైదరాబాద్, ఆగస్టు 27: కృష్ణా జిల్లాలోని 'మసూలిపట్నం' మునిసిపాలిటీని ఇమీదట 'మచిలీపట్నం' మునిసిపాలిటీగా వ్యవహరించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటనచేసింది.

సైనిక శిక్షణ

అత్యల్ప వ్యవధిలో పెద్దు సైన్యాన్ని సమీకరించుకుని వారికి వలసినన్ని అయుధాలూ, సాధ్యసాధ్యములూ సమకూర్చవలసి రావడం ప్రపంచచరిత్రలోనే చాలా అరుదైన సంఘటన. పథకం ప్రకారం లక్షలాది సైనికులూ వారికి నాయకత్వం వహించే వేలాది ఆఫీసర్లనూ చేర్చుకుని, వారికి తగు తర్ఫీదు ఇచ్చి యుద్ధ సన్నద్ధులు చేసిన ఖ్యాతి భారత సైనిక దళం దక్కించుకుంది.

ఈ బృహత్కార్యక్రమం నిర్వహణకుగాను దేశంలో పలు చోట్ల సైనిక సమీకరణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. శిక్షణ సౌకర్యాలు సన్నద్ధతనిచ్చారు. పెచ్చుమీరుతున్నకొద్దీ ఆజేపాలి శిక్షణ గరపవలసి రావడం కారణంగా కొత్తగా శిక్షణ కేంద్రాలను కూడా ఏర్పాటు చేశారు.

భారత సైనిక దళంలో శిక్షణ కార్యక్రమం మూడు విభాగాలు. (1) ఆయుధాలను, ఇతర సాధనసామగ్రులను, ఎలా ఉపయోగించాలని సైనికులకు తెలియజెప్పడం, (2) వారికి నాయకత్వం వహించే ఆఫీసర్లకుకూడా ఆయుధాలవాడకంలో తర్ఫీదు ఇచ్చి సైనికులకు ఏవిధ సందర్భాలలో ఎట్టి ఉత్తర్వు లివ్వాలో తెలియజెప్పడం, మూడవది దళ శిక్షణ. అంటే వివిధ రకాల విధుల నిర్వహణ సమర్థంగా సాగేందుకు వీలుగా ఆఫీసర్లకు, సైనికులకూ కలిపి శిక్షణ ఇవ్వడం.

కొత్త శిక్షణ కేంద్రాలు

భారత సైనిక దళంలో కొత్తగా ఏర్పాటు చేసిన పటాలాలలో పనిచేసేందుకు ఎన్నిక చేయబడిన సైనికులందరికీ తగు తర్ఫీదు ఇచ్చేందుకుగాను వారిని దేశంలోని వివిధ శిక్షణ కేంద్రాలకు పంపారు. ఈ కేంద్రాలలో ప్రతి పదిక శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం వారికి వారు పనిచేయవలసిన శాఖలలో, ప్రత్యేక సాంకేతికశిక్షణ గరిపారు. ఉదాహరణకు, సిగ్నల్స్ దళంలో పనిచేయవలసిన సైనికులకు ప్రతి పదికశిక్షణ అనంతరం వైర్‌లెస్, టెలిఫోను ఎక్చేంజీల నిర్వహణ—ఈ రంగాలలో సాంకేతిక శిక్షణ ఇవ్వవలసి ఉంటుంది.

కొత్తగా శిక్షణ కేంద్రాలను నెలకొల్పాలంటే, ముందుగా ఆ కేంద్రం స్థావనకు స్థల నిర్ణయం జరగాలి. ఆ తరువాత భవనాలను నిర్మించాలి. సైనికుల శిక్షణకు చాలినన్ని సాధనసామగ్రులు సమకూర్చాలి. వారికి దుస్తులూ, బూట్లూ మొదలైనవి సరఫరా చేయాలి.

ఈ సందర్భంగా ఎదుర్కోవలసి వచ్చే ప్రధాన సమస్య శిక్షణ కేంద్రాలలో పని చేసేందుకు బోధకులను సమకూర్చుకోవడం. ఇందుకుగాను ఇప్పటి సైనికదళంలో సుశిక్షితులైన వారిని ఎన్నిక చేసి, వారిని ఈ కొత్త శిక్షణ కేంద్రాలలోబోధకులుగా పంపడం జరిగింది.

స్వల్ప కాలంలో అదనంగా వేలాది సైనికులను తర్ఫీదు చేయవలసి వచ్చినందున, శిక్షణ కాలాన్ని తగ్గించడం అనివార్యమయింది. వారిచే ప్రతిరోజూ హెచ్చుకాలం పనిచేయించవలసి వచ్చింది. లభ్యమైన పరిమితసాధన సామగ్రులనే విస్తృతంగా వాడుక చేయవలసి వచ్చింది. ఇందువల్ల బోధకులపై హెచ్చు పని భారం పడింది. ఉదాహరణకు దేహ్రాదూన్‌లోని శతఫ్రీ దళశిక్షణ కేంద్రం అత్యవసర పరిస్థితికి పూర్వం వాటిసన్న ఇప్పుడు వాలుగైదు రెట్లు హెచ్చుగా సైనికులకు శిక్షణ గరిపింది.

సాంకేతిక శాఖలలో పనిచేసే సైనికసిబ్బందికి శిక్షణ గరపడం మరో ముఖ్యమైన సమస్య. ఇందుకుగాను పౌర సాంకేతిక శిక్షణ సంస్థల సహాయాన్ని కూడా స్వీకరించి, వీరికి అక్కడ శిక్షణ ఇప్పించవలసి వచ్చింది.

అత్యవసర కమీషన్ హోదాలకు ఎన్నిక చేయబడిన సిబ్బందికి తర్ఫీదు ఇచ్చేందుకుగాను డెహ్రాడూన్‌లోని భారత సైనిక పరిషత్తును పూర్తిగా విస్తృత పరచి, శిక్షణ సౌకర్యాలను వాలుగైదు రెట్లు పెంపొందించారు. అంతే కాదు, 1963 జనవరిలో పూనాలోనూ, మద్రాసులోనూ మొత్తం రెండు ఆఫీసర్ల శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అత్యవసర కమిషన్ హోదాన ఎదవులకు ఎన్నిక చేయబడిన అభ్యర్థుల శిక్షణ కాలం ఆరునెలలు. ఈ అభ్యర్థులు ఎంతో ఉత్సాహంతోనూ, పట్టుదలతోనూ శిక్షణ పొంది, స్వల్ప వ్యవధిలోనే నిర్దిష్ట ప్రమాణాలను సాధించి, తమ బోధకుల పనిభారాన్ని చాలావరకు తగ్గించారు.

ఈ విస్తరణ కార్యక్రమం ఫలితంగా అనేకమంది జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్లకూ నాన్ కమిషన్డ్ ఆఫీసర్లకూ పై పదవులకు ప్రమోషన్లు వచ్చాయి. వీరుకొత్తగా చేరిన యువ సైనికులకు సమర్థంగా తర్ఫీదు ఇవ్వగలిగేందుకు వీలుగా వీరికి కూడా శిక్షణ ఇవ్వవలసివచ్చింది. ఇందుకు గాను, దేశంలోని సైనిక శిక్షణ సంస్థలను గణనీయంగా విస్తృత పరచవలసి వచ్చింది.

పర్వత యుద్ధ శిక్షణ

మారుతున్న పరిస్థితులు కనుగుణంగా శిక్షణ పాఠశాలలు, శిక్షణ కేంద్రాలలోని కోర్సులను కూడా సూర్చవర్సి ఉంది. రోడ్లు లేనటువంటి దుర్గమారణ్య ప్రాంతాలలో ప్రకృతి అవరోధాలను తట్టుకొని కర్తవ్యాన్ని నిర్వహించడానికి సైనికోద్యోగులకు తగిన శిక్షణ అవసరమైనది. అక్కడ వాతావరణం అనుకూలంగా ఉండదు. తాపక్రమం మారిపోతూ ఉంటుంది.

అత్యున్నతప్రాంతాలలో యుద్ధ తంత్ర నిర్వహణకు శిక్షణ ఇచ్చే ఒక పాఠశాలను వెల కొల్పారు.

విదేశీ అయుధాల వాడకం

మన దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడిన తర్వాత అమెరికా, బ్రిటనులనుంచి మనం తెచ్చుకున్న కొత్త అయుధాలను వాడుక చేయడంలో మన సైనిక ఉద్యోగులకు శిక్షణ అవసరమైనది. ఆ అయుధాల వాడుకలోనూ, సంరక్షణలోనూ కూడా శిక్షణ నిమిత్తం కొంతమంది ఉన్నత సైనికోద్యోగులను ఆయా దేశాలకు పంపారు. వారు తిరిగి వచ్చి మన దేశంలోని శిక్షణ కేంద్రాలలో శిక్షణ ఇస్తున్నారు.

యుద్ధవ్యూహాన్ని వివరించి, సమూహ యూనిట

'హైదరాబాద్ బంద్' ఉద్యమం సమాప్తి

అరెస్టులకు బహిరంగసభలో నిరసన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 27 : అధిక ధరలకు వ్యతిరేకముగా కొన్ని ప్రతిపక్షాలు కలసి ప్రారంభించిన 'హైదరాబాద్ బంద్' ఆందోళన నిన్న సాయంత్రము సుల్తాన్ బజార్ గడియారం స్థంభము దగ్గర పెద్ద బహిరంగ సభతో ముగిసింది.

శ్రీ వందేమాతరం రామచంద్రరావు ఈ సభలో మాట్లాడుతూ హైదరాబాద్ బంద్ నాయకులను అరెస్టు చేసినందుకు తీవ్రంగా విమర్శించారు. అఫ్‌జల్‌గంజ్ దగ్గర నిరాయుధులైన శాంతియుత ప్రదర్శకులపై జరిగిన లాఠీ చార్జి గూర్చి వివరణ జరిపించాలని ఆయన కోరారు.

"ఆహారధాన్యాలు, ఇతర వస్తువులకు పెరిపోతున్న ధరలను ప్రభుత్వమువారి దృష్టికి తీసుకొనివచ్చే నిమిత్తము ఈ బంద్ ఏర్పాటు జరిగింది. అనుమతి తెలియజేయడానికి అనుసరించిన ప్రజాస్వామ్య మార్గమును అభినందించడానికి బదులు ప్రభుత్వము నాయకులను అణచివేయడానికి పూనుకున్నది" అని శ్రీ రామచంద్రరావు చెప్పారు.

శ్రీ రామచంద్రరావు అధ్యక్షతను జరిగిన సభలో శ్రీయుతులు యం. కె. స్వామి, డా. తేజ్ నారాయణ్, శ్రీ లక్ష్మీనారాయణ్‌లు మాట్లాడారు.

ఊరేగింపుదార్లపై లాఠీచార్జిని విరసిస్తూ, బంద్ నాయకులను విడుదల చేయగోరుతూ తీర్మానమును ఆమోదించారు.

విన్న ఉదయం, పౌరులు ఆహార సంఘం నాయకులు శ్రీయుతులు బద్రీ విశాల్‌పిట్టీ, జి. వి. పద్మనాభన్, దేవేంద్రపురి గోస్వామి ప్రభృతులు అక్రమరాత్రి చేసిన ప్రచారం ఫలితముగా కొంత అలజడిగావున్నది. సుల్తాన్ బజారులో 75% దుకాణాలు తెరవారు. సికింద్రాబాద్, ఆలిబ్స్, మరికొన్ని ప్రాంతాలలో హర్తాల్ పాక్షికంగా జరిగింది, పద్దర్ పట్టి, పాతనగరము కొన్నిప్రాంతాలలో పూర్తిగా హర్తాల్ జరిగింది.

హఠాత్తుగా వెళ్లి నగర పోలీసులు హైదరాబాద్ బంద్ నాయకులను అరెస్టు చేశారు. అయితే మధ్యాహ్నానికి చార్మినార్‌వద్ద జనము చేరారు. పెద్ద ఊరేగింపు జరిగింది. ఊరేగింపు నినాదాలుచేసుకుంటూ సుల్తాన్‌బజార్ గడియారస్థంభమువైపుకు వెడుతూవుండగా, అఫ్‌జల్‌గంజిదగ్గర పోలీసులు లాఠీచార్జి చేశారు. అంతట ఊరేగింపుదార్లు చెల్లాచెదురైపోయారు. కాని ఊరేగింపుదార్లు బృందాలుగా ఏర్పడి గడియారస్థంభము వద్దకు చేరుకున్నారు. అక్కడ పెద్దసభ జరిగింది. లాఠీచార్జీలో కొంతమంది గాయపడ్డారు. పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలుద్వారా ఇద్దరు గాయపడినట్లు తెలుస్తోంది. జనసంఘంనాయకుడు శ్రీ ఎ. లక్ష్మీనారాయణ 200 మంది గాయపడివుంటారని చెపుతున్నారు.

మధ్యాహ్నం, ఊరేగింపువెళ్లే మార్గములోని దుకాణాలను మూసివేశారు.

'హైదరాబాద్ బంద్' పిలుపును పాటించనందుకుగాను పౌరులను, వర్తకులను అభినందిస్తూ నగరకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యర్రం సత్యనారాయణ ఒక ప్రకటనచేశారు.

కమ్యూనిస్టు ఆందోళన: 3400 మంది అరెస్టు

న్యూఢిల్లీ, ఆగస్టు 26: కమ్యూనిస్టుల ఆహార ఆందోళన సందర్భంలో ఇవాళ్ల దేశం మొత్తంమీద 1300 మందిని అరెస్టు చేశారు. ఈ అరెస్టు చేయబడినవారిలో శ్రీయుతులు డాంగే, భూపేశ్‌గుప్త, ప్రభృతి నాయకులు వున్నారు.

ఇవ్వాళ్లటి అరెస్టులతోగూడా ఈ మూడు రోజుల ఉద్యమంలోను మొత్తం 3400 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు దేశం మొత్తంమీద అరెస్టయినారు.

కొన్నికొన్ని రాష్ట్రాలలో అరెస్టుచేసిన వారిని ఆ వెంటనే విడుదలచేస్తూ వచ్చాయి. కొన్ని రాష్ట్రాలలో వారిని కష్టడీకి రిమాండు చేయడమో, లేక కోర్టులలో విచారించడమో జరిగింది.

శ్రీ డాంగేను బొంబాయిలోను, భూపేశ్ గుప్తాను ఢిల్లీలోను అరెస్టు చేశారు.

బెజవాడలో 300 మంది కమ్యూనిస్టుల అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 26: ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ పట్టణ సమితి వారు జరుపుతున్న మూనాళ్ల ఆందోళన సందర్భంగా నేడు ఆహార రోజున పికెటింగ్ జరిపే నిమిత్తము తాలూకాఫీసు ఆవరణలోకి ప్రవేశించిన 300 మందిని పోలీసులు నిర్బంధములోకి తీసుకున్నారు.

నిర్బంధములోకి తీసుకోబడినవారిలో 80 మంది స్త్రీలు ఉన్నారు. వీరంతా పికెటింగ్ జరపడానికి జట్టు జట్టుగా వచ్చారు.

ఆందోళనలో ఒక భాగంగా ఈ వెల 24 వ తేదీన నిరాహార దీక్షను ప్రారంభించిన 34 మంది కమ్యూనిస్టు వలంటీర్లు నేటి సాయంత్రం విరమణ ప్రతాన్ని విరమిస్తారు. రాత్రి జరిగే బహిరంగ సభతో కమ్యూనిస్టుల ఆందోళన సమాప్తమవుతుంది. ఈ సభలో కమ్యూనిస్టు నాయకులు, ట్రేడ్ యూనియన్ నాయకులు ఉపన్యసిస్తారు.

ఏలూరులో 100 మంది స్త్రీల అరెస్టు

ఏలూరు, ఆగస్టు 27: పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి వి. విమలాదేవి నాయకత్వాన నిన్న మధ్యాహ్నం ఇక్కడ ఆంధ్రబ్యాంకు, సెంట్రల్ బ్యాంకులముందు విత్త్యాగ్రహం చేసిన, కమ్యూనిస్టుపార్టీకి చెందిన 100 మంది స్త్రీలను పోలీసులు అరెస్టు చేశారు.

బ్యాంకు ఉద్యోగులను, ఖాతాదారులను బ్యాంకులలోకి పోకుండాను, లోపలివారిని బయటకు రాకుండాను అటకాయించనందున పోలీసులు వీరిని అరెస్టుచేశారు.

అంతకుముందు సుమారు వెయ్యిమంది స్త్రీలు బ్యాంకులను జాతీయం చేయాలని కోరుతూ, ధగల పెరుగుదలకు విరసనగానూ నినాదాలుచేస్తూ పట్టణంలో ఊరేగింపు జరిపారు. (స్వ. వి.)

ప్రొద్దుటూరులో 13 మంది అరెస్టు

ప్రొద్దుటూరు, ఆగస్టు 26: నేటి ఉదయం ఇక్కడ తాలూకాఫీసుముందు 560 మంది సత్యాగ్రహం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు 13 మందిని అరెస్టు చేశారు.

అరెస్టు చేయబడినవారు : సర్వశ్రీ వై. ఈశ్వరరెడ్డి, పి. అక్కుమయ్య, పి. శ్రీరాములు, పల్లా సుబ్బరాయుడు, జి. తిరుపాలరెడ్డి, టి. సుబ్బారెడ్డి, గజ్జల మల్లారెడ్డి, నాగేశ్వరరెడ్డి, కృష్ణమూర్తి, నాగముని, బండారు సుబ్బరాయుడు, బి. చెన్నయ్య, నద్దిమునెయ్య.

ఉదయం 9 గంటలకు సుమారు 3 వేల మంది రామేశ్వరంనుండి బయలుదేరి పూరేగింపుగా ప్రధాన వీధులగుండా 11—30 గంటలకు తాలూకాఫీసువద్దకు వచ్చారు. అక్కడ 33 మంది స్త్రీలు, 18 మంది పిల్లలతోసహా 560 మంది తాలూకాఫీసు ముందు సత్యాగ్రహం చేశారు. పికెటింగ్ జరుప ప్రయత్నించారు. డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు వారినందరినీ నిర్బంధములోకి తీసుకున్నారు. ఆ తరువాత పై 13 మంది మినహా తక్కినవారినందరినీ విడిచి పెట్టారు.

ఎలాటి దురంతాలు జరుగకుండా చూచేందుకై పోలీసులు జాగ్రత్తగా ముందు చర్యలు తీసుకున్నారు. (స్వ. వి.)

కలరావ్యాధి రాజంపేటలో 10 మంది మృతి

రాజంపేట, ఆగస్టు 24: రాజంపేట పరిసరాలతో ప్రాంతంలో ఇప్పటికి 20 మందికి కలరా తగిలింది. పది మంది మరణించారు. జిల్లా ఆరోగ్యాధికారి శ్రీ ఎ.వి. రాఘవులు ప్రభృతులు వ్యాధినిరోధక చర్యలు శ్రద్ధగా తీసుకుంటున్నారు. ప్రచారం ద్వారా ప్రజలలో ధైర్యం కలిగిస్తున్నారు. (స్వ. వి.)

తాడేపల్లిగూడెంలో 9 మంది మరణం

తాడేపల్లిగూడెంలో 12 మందికి కలరా సోకగా 9 మంది చనిపోయారు. ఆరోగ్యశాఖ వారులు శ్రద్ధగా వ్యాధినిరోధక చర్యలు తీసుకుంటున్నారు. 4771 మందికి కలరా ఇంజెక్షన్లు ఇచ్చారు. తగినంతగా ఈ మందు నిల్వలు లేనట్లు తెలుస్తున్నది.

తాలూకాసప్లయి ఆఫీసర్లకు అధికారాలు

హైదరాబాద్, ఆగస్టు 26 : ఆంధ్రప్రదేశ్ ఆహారధాన్య వస్త్రకుల శైపిన్సింగ్ ఉత్తర్వుప్రకారం ప్రభుత్వము తాలూకా సప్లయి ఆఫీసర్లు, అసిస్టెంట్లు తాలూకా సప్లయి ఆఫీసర్లకు ప్రవేశించుటకు పోదా చేయుటకు, స్వాధీనముచేసుకొనుటకు అధికారము ఇచ్చింది.

సుకాలి - ఫోక్రారోడ్డు కార్యక్రమ నిర్ణయసంఘం ఏర్పాటు

ఖట్మాండు, ఆగస్టు 27 : భారతదేశం సహాయంతో నిర్మాణంకానున్న సుకాలి—ఫోక్రారోడ్డు ప్రాజెక్టు అమలు కార్యక్రమాన్ని నిర్ణయించేమిత్తం నేపాల్ ప్రభుత్వం 5గురు సభ్యులతో ఒకసంఘాన్ని నియమించింది.

ఈ సంఘం ఈ కార్యక్రమాన్ని నిర్ణయించడమేగాక, పని జరుగుతీరును, అమలులో వచ్చే ఇబ్బందులను గూర్చికూడా పరిశీలన సాగిస్తూవుంటుంది.

ఈ సంఘం అధ్యక్షులుగా నేపాల్ రవాణా మంత్రి డాక్టర్ నాగేశ్వరప్రసాద్ నియమితులైనారు.

ముఖ్యమంత్రికి పౌరసన్మానం

నూజివీడు, ఆగస్టు 27 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి నిన్న ఇక్కడ పురపాలక సంఘమువారు పౌరసన్మానము జరిపారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి అధ్యక్షత వహించారు.

అంతకుముందు ముఖ్యమంత్రి రాగానే, వారికి గూడూరు నమితి అధ్యక్షుడు శ్రీ ఇ. సుమారస్వామిరెడ్డి ప్రభృతులు స్వాగతం చెప్పారు.

గూడూరు మున్సిపాలిటీవారి మంచినీటి పథకమునకు ప్రారంభోత్సవము జరిపి, ముఖ్యమంత్రి నిన్న మధ్యాహ్నము కారులో తిరుపతికి వెళ్లారు. (స్వ.వి.)

సౌనాలి-పోఖారారోడ్డు పథకం అమలుకు ఈ 25 వ తేదీన భారత, నేపాల్ దేశాలమధ్య ఖట్మాండూలో ఒక ఒప్పందం కుదిరింది. ఈ పథకానికి భారతదేశం రు 9 కోట్ల 11 లక్షల ధనం సమకూరుస్తోంది. మనదేశం తరపున విదేశీవ్యవహారాలశాఖమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్, నేపాల్ తరపున ఆదేశం మంత్రిమండలి ఉపాధ్యక్షుడు శ్రీ సూర్యబహదూర్ థాపా ఒప్పందంమీద సంతకాలుచేస్తున్న దృశ్యం.

అల్పసంఖ్యాకుల రక్షణ: బ్రిటన్ విద్యుక్తధర్మం

'టైమ్స్'కు రాజాజీ లేఖ

లండన్, ఆగస్టు 26: బ్రిటన్ తాను ఖాళీ చేసి వెళ్లిన దేశాలలోని అల్పసంఖ్యాకుల రక్షణకు తోడ్పడాలని భారత మాజీ గవర్నరు జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారి 'ది టైమ్స్' కు మద్రాసు నుండి లేఖ వ్రాస్తూ నిన్న గట్టి విజ్ఞప్తిని చేశారు.

బ్రిటిష్‌వారు తాము వెళ్లిపోయిన తర్వాత ఆ దేశాలలో ఏం జరుగుతూ ఉన్నా నిర్లక్ష్యంగా చూస్తూ పూరుకోవచ్చునా అని శ్రీ రాజగోపాలాచారి తమ లేఖలో ప్రశ్నించారు. బ్రిటన్ తాను పాలిస్తున్న కాలంలోఅక్కడ సృష్టించిన అల్ప సంఖ్యాకుల విషయంలో నిర్వహించవలసిన విధులు కొన్ని ఉన్నాయని, ఈ అల్ప సంఖ్యాకులు ఇప్పుడు ప్రజాస్వామిక ప్రభుత్వాలనబడుతున్న ప్రభుత్వాల దయాభిక్షతో జీవిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

అధిక సంఖ్యాకులు జాతివిపక్షణ కలవారని అందువల్ల ఇదివరలో శ్వేతజాతీయులకు తోడ్పడిన వారిగా అల్ప సంఖ్యాకులను అణిచివేయటానికి వారు వెనుకాడరని ఆయనతెల్పారు.

బ్రిటన్ స్వతంత్ర రాజ్యాం ఆంతరంగిక పరిపాలనలో జోక్యం కల్గించుకోలేదు. కాని ఈ పరిస్థితిని నివారించటానికి సమితిలో తీర్మానాలను ప్రతిపాదించవచ్చును. బ్రిటన్ అల్ప సంఖ్యాకులకు ఆర్థిక సహాయాన్ని కూడ చేయవచ్చునని శ్రీ రాజగోపాలాచారి సూచించారు.

సమితి కార్యాలయం, ఆగస్టు 27 :— కాంగో ప్రభుత్వం కోరికపై ఈనెల 1 నుంచీ కాంగోను 'డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో' అని వ్యవహరించటమవుతుందని సమితి నేడు వెల్లడించింది.

భారీ పరిశ్రమలకు ప్రాధాన్యం అవసరం

నాల్గవ ప్రణాళికా రచనలో ప్రణాళికా సంఘానికి పార్లమెంటు సభ్యుల సలహా

న్యూఢిల్లీ, ఆగస్టు 26 : భారీ పరిశ్రమలకు ప్రాధాన్య మివ్వకపోతే పారిశ్రామికాభివృద్ధి అనేది వుండదని కొంతమంది పార్లమెంటుసభ్యులు ప్రణాళికా సంఘానికి చెప్పినట్లు తెలిసింది.

నాల్గవ ప్రణాళికలో పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమాన్ని గురించి చర్చించేందుకు వీరిని ప్రణాళికాసంఘం ఆహ్వానించింది. ఈ విధంగా చర్చలకు ఆహ్వానించబడిన 5 బృందాలలో వీరిది రెండవబృందం. ఇందులో శ్రీయుతులు కె. పి. రెడ్డి, హెచ్. పి: మధుర్, పీటర్ ఆల్వారెస్, ఎన్. సి. ఛటర్జీ, ప్రభాత్ కర్, ఎ. డి. మణి ప్రభృతి విషయక్కాలవారు 15 మంది వున్నారు. యోజనాభవన్‌లో జరిగిన ఈ చర్చలకు ప్లానింగ్‌మంత్రి బి. ఆర్. భగత్ అధ్యక్షత వహించారు. పరిశ్రమల మంత్రి టి. ఎన్. సింగ్ ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు అశోకమెహతా హాజరైనారు.

మొట్టమొదట శ్రీ అశోకమెహతా నాల్గవ ప్రణాళికలో పారిశ్రామికాభివృద్ధికి వ్రయించేటు, పబ్లికురంగాలు రెండింటికీ కలిపి 7500 కోట్ల రూపాయలు వెచ్చించదలుస్తున్నట్లు చెప్పి, దాని వినియోగం విషయమై ప్రస్తుతపు టాలోచనలు వివరించారట.

తదుపరి, హాజరైన వారు వారి వారి అభిప్రాయాలను వెల్లడించారట. పారిశ్రామికాభివృద్ధి స్థిమితంగా జరగాలంటే ధరల స్థిరీకరణవల్ల శ్రద్ధ అవసరం. పరిశ్రమలకు సంబంధించిన పథకాలను ఉత్పత్తిని దృష్టిలో పెట్టుకొని వేయాలి. ఎరువుల పరిశ్రమకు ప్రాధాన్యం ఇవ్వాలి. చిన్న పరిశ్రమలను దేశం వివిధ ప్రాంతాలకు పంచాలి. ఇవి ఆ సభ్యులు వెల్లడించిన మరికొన్ని ముఖ్యమైన అభిప్రాయాలని తెలిసింది.

శ్రీ అశోకమెహతా కోరికపై సభ్యుల ప్రత్యేక ప్రాజెక్టుల సంగతి ఎత్తుకోకుండా విధానం గురించి మాత్రం చర్చించారట. వ్యయం విషయంలో జాగ్రత్త అవసరమని వారు అంగీకరించారట. ప్రధాన పరిశ్రమల విషయంలో ముందు వెనుకలు నిర్ణయించేందుకు పరిశీలనలు జరిపించాలని సూచించారట.

ఇండోనీసియా కొత్తమంత్రులు

జకర్తా, ఆగస్టు 27 :

అధ్యక్షుడు సుకర్నో ప్రభుత్వం ఇంకా ఈ దిగువ మార్పులు చేశారు.

జేశీయాంగమంత్రి. ఇనిక్‌గండమానేస్థానే మేజర్ జనరల్ సుకర్నో.

అటార్నీ జనరల్ : డా. ఖదరుస్మాన్‌స్థానే కర్నల్ సుల్దాయో (సైనికోద్యోగి.)

కార్మికమంత్రి : ఎర్విన్ ప్రజాస్థానే సుతోమో (ఇదివరకు ఎర్విన్ ప్రజకు ఉపమంత్రిగా నున్నారు.)

మాజీ సైనికులశాఖ: బ్రిగేడియర్ జనరల్ సంచాప్ అత్మాదినతాస్థానే మేజర్ జనరల్ సర్మిని (సైనికోద్యోగి)

వలస, సహకారసంస్థల మంత్రి: అచ్‌మాడిస్థానే ఆనాడి.

సమాచారశాఖ: రుస్కిన్ అబ్దుల్‌గనిస్థానే ఒక యేజర్ జనరల్ (అబాల్‌గనికో అర్థినేటర్ మంత్రిత్వ మండలి ఇంకా ఉన్నారు.)

బేసిక్‌విద్య. సంస్కృతిమంత్రి: పెంజోనోస్థానే అర్తాట అనర్‌జాకి.

కమ్యూనిస్టు నాయకుడు ఎన్‌జోతోను మంత్రిగా వియమించడంతో అధ్యక్షునికి సలహాదారులుగావుండే మంత్రుల సంఖ్య నాలుగు అవుతుంది.

అధ్యక్షునికి సలహాదారులుగా ఉండే మిగతా ముగ్గురు ప్రథమ ఉపప్రధాని డా. సుబంద్రియో, ఉపప్రధాని డా. లీమనా, డా. ఛెయిరుల్‌సాలె,

పాదయాత్రల స్వస్తికి వినోబా ఆలోచన

భూదానోద్యమంపై సమష్టినాయకత్వం ఏర్పాటు

నాగపూర్, ఆగస్టు 27 : తమ భూమిదాన ఉద్యమాన్ని ఆచార్యభావే సమష్టినాయకత్వం వరంచేసి పాదయాత్రల పద్ధతి నుంచి నిలమిచుకొనాలని ఆలోచన చేస్తున్నట్లు తెలియవస్తున్నది.

వృద్ధాప్యము, ఆరోగ్యపరిస్థితి కారణాలుగా ఆయన ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తున్నది.

ఇటీవల ఆచార్యభావేను పరీక్ష చేసిన డాక్టర్లు ఆయన్ను పూర్తి విశ్రాంతి తీసుకోవలసిందని, పాదయాత్రను చాలించవలసిందని కోరారట.

ఇప్పుడు ఇక ఈ ఉద్యమాన్ని నడిపించడానికిగాను ఆచార్యభావే. శ్రీయుతులు దాదా ధర్మాధికారి, ఆర్. కే. పాటిల్, నారాయణ్ దేశాయ్, మహమ్మద్ చౌధురి, రవిశంకర్ మహారాజ్ లలో ఒక సంఘాన్ని నేయాలని ఆలోచిస్తున్నారని: సేవాగ్రామంలోవుండే వారికి ఆచార్యభావే ఆ దేశాలు ఇస్తూవుంటారని అభిజ్ఞులు చెబుతున్నారు.

బియ్యం రవాణా ఇబ్బందులు

తాడేపల్లిగూడెంలో పరిస్థితి

హైదరాబాద్, ఆగస్టు 27 : తాడేపల్లిగూడెంలో లోడింగ్, రవాణా ఆలస్యంవల్ల సోమవారం నుండి 43 రైల్వే వాగనులు ఊరికే పడివున్నాయి.

మైసూర్ రాష్ట్రానికిపంపే నిమిత్తము ఈ వాగనులు ఉద్దేశించబడినాయి. కాని ధాన్యం, బియ్యం (వెండ్లీ స్వాధీనం) వుత్తర్వుప్రకింద ఎగుమతి అనుమతించబడుటలేదు.

రైల్వే అధికారులు ధరావతులను వశము చేసుకొని వాగనులు ఇండెంటర్లను రద్దుచేశారు. ప్రభుత్వము అనుమతిస్తే ఈ వాగనులద్వారా కేరళ మద్రాస్ రాష్ట్రాలకు వాగను ఇండెంట్ల ప్రాధాన్యక్రమంబట్టి ఉప్పుడుబియ్యం రవాణా అవుతాయి.

ఎగుమతిచేసే సరుకుకు ప్రత్యామ్నాయంగా జిల్లాలో సరుకు నిల్వచేసే నిమిత్తము గరికి సన్నాలు, అక్కుళ్ల ముతకబియ్యాన్ని సరఫరా చేయవలసిందిగా మిల్లర్లు కలుసుకున్నప్పుడు కలెక్టరు శ్రీ పి. యల్. శ్రీనివాసన్ కోరినట్లు తెలుస్తోంది.

గత గురువారంనాడు జిల్లాలో వాడకానికి అక్కుళ్ల బియ్యం ఇచ్చే సరుకుపైన 15 వేల బస్తాల ఉప్పుడుబియ్యాన్ని కేరళకు ఎగుమతి చేయడానికి అధికార్లు అనుమతించి వున్నారు.

గత వారాంతముతో భీమవరంనుండి 30 వేల బస్తాలు ఎగుమతి అయినప్పుడు ఇల్లాంటి సరకులు ఏమీ పెట్టలేదని మిల్లర్లు ఫిర్యాదు చేస్తున్నారు. వెంటనే డబ్బుచెల్లించే పద్ధతిని అధికార్లు అనుసరిస్తే ముతకబియ్యం సరఫరా చేయడానికి కొంతమంది సిద్ధంగా వున్నారు.

పార్లమెంటు వర్షాకాలపు సమావేశం చర్చకు రాగల సమస్యలు

న్యూఢిల్లీ, ఆగస్టు 26 : సెప్టెంబరు 7 నుంచి ప్రారంభంకానున్న పార్లమెంటు వర్షాకాలపు సమావేశంలో ఆహారసమస్యపైన, ధరల సమస్యపైన తీవ్రమైనచర్చలు జరగవచ్చునని భావించబడుతున్నది.

ప్రతిపక్షాలవారు కొందరు ప్రభుత్వంపై అవిశ్వాసతీర్మానాలను ప్రతిపాదించగలమంటున్నారు. అయితే ఆహారసమస్యపై చర్చకు ప్రభుత్వపక్షమే ప్రతిపాదన చేస్తుంది. ఇట్లా ఈ సమస్యపై ముందుగానే తీర్మానాన్నితెస్తే, అప్పుడు ప్రతిపక్షాలు అవిశ్వాసతీర్మానాన్ని తేల్చినప్పుడు దానిమీద చర్చ అంతఘాటుగా జరక్కుండా తేలిపోతుంది అని ప్రభుత్వపక్షం భావిస్తున్నది.

ఈ సమావేశం నాల్గువారాలపాటు జరుగుతుంది. ఇందులో విదేశాంగనీతిపైగూడా చర్చ జరగవచ్చుననుకుంటున్నారు.

ఈ సమావేశంలో 17 కొత్తబిల్లులను ప్రభుత్వం ప్రతిపాదిస్తుంది. వీటిల్లో 'కంపెనీ లా' సవరణబిల్లు ముఖ్యమైందిగా భావించబడుతున్నది.

దేశీయాంగశాఖవారు యీ సమావేశంలో అవినీతినిరోధక శాసనాల (సవరణ) బిల్లును ఈ సమావేశంలో ప్రతిపాదిస్తారు.

ఒలింపిక్ రోజుల్లో వాతావరణం

టోకియో, ఆగస్టు 27 : సెప్టెంబర్ నుంచి నవంబర్‌వరకు వాతావరణం ఇప్పటి ఎలా వుండగలదో శాస్త్రజ్ఞులు అంచనా వేశారు. అక్టోబర్ 10 నుంచి 24 వరకు యిచ్చట ప్రపంచం ఒలింపిక్ పోటీలు జరుగుతవి. ఆ రోజుల్లో వాతావరణం ఆనందదాయకంగా వుంటుందని శాస్త్రజ్ఞులు వెల్లడించారు.

హాకీలో భారత్ విజయం

రోటర్డామ్, ఆగస్టు 27 : ఒలింపిక్ పోటీలలో పాల్గొనే భారత హాకీ జట్టు, ఇవాళ న్యూజిలాండ్ ప్రెసిడెంట్ జట్టుపై 5—2 తేడాతో ఓడించింది. న్యూజిలాండ్‌లో జరిగే 5 పెద్ద పోటీలలో ఇది ఒకటి.

ఖాన్‌కు మద్దతుగా కాథలిక్కుల ప్రదర్శనలు

సైగాన్‌లో గుంపులపై సైనికుల కాల్పులు

సైగాన్, ఆగస్టు 27 : నేటి మధ్యాహ్నం ఇక్కడి సైనిక ప్రధాన కార్యాలయం ముందు ప్రదర్శన సరుపుతున్న 3000 మంది కాథలిక్కులపై సైనికులు కాల్పులు జరిపారు.

ఈ కాల్పులకు 20 మంది గురిఅయినట్లు అక్కడ వున్నవారు చెప్పారు.

ఈ కాథలిక్కులు 'సేనానులే అధికారంలో వుండాలి' అనీ, గయెన్‌ఖాన్‌ను సమర్థిస్తూనూ నినాదాలు చేశారు

ఈ విధంగా కాథలిక్కులు నేటి ఉదయం వలచోట్ల గుంపులుగాకూడి ప్రదర్శనలు జరుపుతున్నారు. ఒక వెయ్యిమంది సేనాలు, బాకులు, మొదలైనవి వచ్చుకొని రేడియో స్టేషన్‌వద్ద చేరారు. అక్కడ బవుద్ధ యువకులుకూ వీరికీ కనీసం ఒక్క సంఘర్షణలయినా జరిగింది.

జనరల్ ఖాన్‌ను అధ్యక్ష పదవినుంచి తప్పించుతున్నట్లూ విప్లవ మండలిని రద్దుచేయ నున్నట్లూ సేనానులు మంగళవారం ప్రకటించిన దరిమిలా. వారిలో కొందరు ముఖ్యులు దానికి ప్రతికూల్యం వెల్లడించుతున్నట్లు తెలిసింది.

ఆయూబ్ ఖాన్ పాతపాట

ఢాకా, ఆగస్టు 27 : భారత్ 'శత్రువై ఖరి' తో వున్నా, ఆ దేశంతో స్నేహసంబంధాలకై పాకిస్తాన్ ప్రయత్నిస్తూనే వుంటుందని అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ నిన్ననిక్కడ అన్నారు.

స్థానిక ముస్లింలీగువారు చేసిన సమ్మానం సందర్భంలో ప్రసంగిస్తూ అధ్యక్షుడు, ఉభయదేశాల మధ్య సంబంధాలు చెడటానికి భారత్‌పైఖరే కారణమని పాతపాట పాడారు. పాకిస్తానులో సర్దుబాటు చేసుకోవటం తనకే క్షేమమనీ భారత్ గ్రహించే సమయం తప్పక రాగలదన్నారు.

భారత్ ప్రస్తుతం విదుల్కొంటున్న చిక్కులన్నింటికీ మూలం అది పాకిస్తాన్ పట్ల వహించిన 'ప్రతికూలవైఖరే'నీ, ఈదేశంతో స్నేహం ఏర్పరుచుకొంటే దానిచిక్కులన్నీ తొలగిపోతాయనీ కూడా అన్నారు.

భారత్ అక్కడి ముస్లింలపై దమనకాండ జరపబిన్నట్లనీ యూద్ధసరిహద్దు ప్రాంతాల నుంచి ముస్లిములను వెళ్ళగొట్టుతున్నదనీ ఆయన మళ్ళీ ఆరోపించారు.

బాణాసంచా ప్రేలుడులో 46 మంది మృతి

మెక్సికోసిటీ, ఆగస్టు 27: మెక్సికోలో అట్లాంటూహువాకాలో జరిగిన బాణాసంచా ప్రేలుడు సంఘటనలో మరణించినవారిసంఖ్య ఇప్పుడు 46 కు పెరిగింది. ఇంకో 50 మంది ప్రమాదస్థితిలో ఆస్పత్రులలో పడివున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్‌వర్క్స్ శాఖ, హైదరాబాదు.

టెండరు నోటీసు నెం. T P/5/64

ఈ క్రింద తెలుపబడిన యంత్ర సామగ్రిని సరఫరా చేయుటకు నీలువేయబడిన టెండర్లు డూప్లికేటులో పూర్తి సాంకేతిక వివరములు, మరియు చిత్రపటములతో ఈ క్రింది సంతకపుదారునికే కోరబడుచున్నవి. అన్ని టెండర్లు, 2-11-1964 తేదీ మధ్యాహ్నం 3-00 గంటలవరకు అందుకొనబడి ఆయా అంశముల కెదురుగా తెల్పబడిన తేదీలలో సా॥ 4-00 గంటలకు హాజరగు టెండరుదారుల, లేక వారియొక్క ప్రతినిధుల సమక్షమున తెరువబడును. అన్ని అంశములకును టెండరు డాక్యుమెంట్ల మొత్తము ఖరీదు అమ్మకపు పన్నుతో సహా రు. 6-12 పైసలు. ఒక్కొక్క తరగతి సామగ్రిని ధరావతు సొమ్ము యీ క్రింద తెలుపబడినది. టెండరుఫారములు, షరతులు మరియు పూర్తి వివరములకు టెండరు ఫారముల ఖరీదును ఈ క్రింది సంతకపుదారునికి 1-9-64 తేదీనుండి 15-10-64 తేదీ వరకు గల కాలములో ఏ పనిరోజునైనను చెల్లించి పొందవచ్చును. తిరిగి చెల్లింపబడని యీ టెండరు డాక్యుమెంట్ల ఖరీదు, ఒక బ్యాంకు డ్రాఫ్టు రూపమున "ఎగ్జిక్యూటివ్ యింజినీరు, వర్క్‌షాప్స్ అండ్ స్టోర్స్ డివిజన్, శ్రీశైలం (పాలమూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి పేరులో మార్కాపురంలోని స్టేట్‌బ్యాంకు యొక్క బ్రాంచిలో చెల్లింపబడునట్లుగా గాని, లేక పై ఎగ్జిక్యూటివ్ యింజినీరుగారి పేరున ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ ట్రెజరీ, లేక సబ్ ట్రెజరీలో "పి. డబ్ల్యు. రెమిటెన్సెస్ III అదర్ రెమిటెన్సెస్." అను శీర్షికలో జమకట్టబడి నదరు బ్యాంకు డ్రాఫ్టు లేక చలాను దరఖాస్తులతో జతచేయవలెను.

సాధారణముగా, 15-10-1964 తేదీ తరువాత టెండరు డాక్యుమెంట్లు అమ్మబడవు.

వరుస నెం.	వివరము	సంఖ్య	ధరావతు సొమ్ము డిపాజిటు	టెండరు తెరువబడు తేదీ
	I. ఎర్త్‌మువింగ్ ఎక్విప్‌మెంటు		రు.	
1.	11/13 క్యూబిక్ మీటర్ల స్క్రాపర్‌కలిగి కనీసపు టర్నింగ్ రేడియస్‌ను కలిగి 40,000 పౌన్లకు తక్కువకాకుండా మోయగలిగిన రియర్ డంపర్లు.	20 వెంట్లు	75,000	2-11-64
	లేక 18/24 క్యూబిక్ మీటర్ల కెపాసిటీ కలిగి కనీసపు టర్నింగ్ రేడియస్‌కలిగినరియర్‌డంపర్లు.	14 వెంట్లు	75,000	2-11-64
2.	డామ్ ఫౌండేషన్లలోని బురదను తీసివేయుటకు డోజర్ ఎటాచ్‌మెంటు కలిగిన ట్రిపుల్ గ్రౌజర్ ట్రాక్ క్రాలర్ ట్రాక్టర్లు.	4 వెంట్లు	15,000	2-11-64
3.	న్యూమాటిక్ చక్రములు కల్గిన మోటారు గ్రేడర్లు.	4 వెంట్లు	6,000	2-11-64
4.	సింగిల్ గ్రిప్ గ్రౌజర్ కలిగిన క్రాలర్ ట్రాక్టరు డోజర్లు.	6 వెంట్లు	18,000	2-11-64
5.	మమూరు 2½ క్యూబిక్ బకెట్ కెపాసిటీ మరియు మమూరు 8'లు పైకి ఎత్తగలిగే క్రాలర్ మౌంట్‌చేయబడిన ఫ్రంట్ ఎండ్‌లోడరు.	4 వెంట్లు	12,000	2-11-64
6.	2½ నుండి 3 క్యూబిక్ బకెట్ కెపాసిటీ కలిగి మమూరు 8' నుండి 9' ఎత్తు వరకు ఎత్తగలిగిన న్యూమాటిక్ చక్రములు కలిగిన ఫ్రంట్ ఎండ్

వివాదాల పరిష్కారవాంఛ పాకిస్తాన్‌కు లేనట్లున్నది

న్యూఢిల్లీ, ఆగస్టు 26: పాకిస్తాన్ విదేశాంగమంత్రి జి. ఏ. భుట్టో ఇటీవలచేసిన ప్రకటనల ధోరణిచూడగా భారత్‌తో వివాదాల పరిష్కారాన్ని పాకిస్తాన్ మనసారా వాంఛిస్తున్నదా అన్న సందేహం జనిస్తున్నదని భారత విదేశాంగశాఖప్రతినిధి నేడిక్కడ పేర్కొన్నారు.

అయినా భారత్-పాక్ సంబంధాలు మెరుగు కావడానికి శక్తివంచనలేకుండా భారతప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు. అయితే ఈకృషి జయప్రదంకావాలి అంటే పాకిస్తాన్ కూడా చిత్తశుద్ధి చూపడం అవసరమన్నారు.

కాశ్మీర్ సమస్యా పరిష్కారాన్ని భారత్ నిజంగా అభిలషిస్తూవుంటే భారత విదేశాంగమంత్రి స్వరన్‌సింగ్ పాకిస్తాన్ రావడం హర్షించగలరని ఇటీవల శ్రీ భుట్టో చేసిన ప్రకటనగురించి ఆయన ప్రస్తావించి దీనిని ఆహ్వానంగా పరిగణించలేమని భారత్-పాక్ చర్చలకు ముందు షరతులు పనికిరావని ఖండితంగా చెప్పారు.

విదేశాంగమంత్రుల సమావేశం విషయమై పాకిస్తాన్‌నుంచి ఎట్టివర్తమానం లేదట.

పండిత డి. గోపాలాచార్యులవారి
యువామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17



జాతీయరక్షణకృషికి సహాయంగా తీసిన డాక్యుమెంటరీ చిత్రాలను సిటిజన్స్ సెంట్రల్ కౌన్సిల్ ఛేర్మన్, (పసార, సమాచారశాఖల మంత్రిఅయిన శ్రీమతి ఇందిరాగాంధీకి ఆగస్టు 22 వ తేదీన అందజేయబడినవి. ఎడమచేపున: హిందూస్తాన్ లీవర్ లిమిటెడ్ వారు అందజేసిన 'ఫ్రాంటియర్స్ ఆఫ్ ఫ్రీడం'అన్న ఫిల్మును శ్రీమతి ఇందిరాగాంధీ పట్టుకొనివున్నారు. కుడివైపున: ఇండియన్ ఆక్సిజన్ లిమిటెడ్ ప్రతినిధి "దె మెట్ ది ఛాలెంజ్" అన్న ఫిల్మును అందజేస్తున్నప్పటి చిత్రం.

పాక్ రక్షణ సన్నాహాలు

యుద్ధవిరమణ సరిహద్దువద్ద

శ్రీనగర్, ఆగస్టు 27: యుద్ధవిరమణ సరిహద్దుప్రాంతంలో ఉరి, పూంచ్, ఛాంబ్, కార్గిల్ రంగాలలో పాకిస్తాన్ తన రక్షణలను పటిష్టం చేసుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి.

కార్గిల్ ప్రాంతంలో పాకిస్తానీ సేనలు యుద్ధ విరమణ సరిహద్దువద్ద గోడను నిర్మిస్తూ వుండటం మనసైన్యం చూచింది.

అవతల తాము చేసుకుంటున్న సైనిక సన్నాహాలు కన్పించకుండా వుండేందుకు ఈ గోడను పాకిస్తానీలు నిర్మిస్తున్నట్లు భావించబడుతున్నది.

పూంచ్, ఛాంబ్‌రంగాలలో జరిగిన మూడు రోజులుగా పాకిస్తానీలు కొత్త "బంకర్ల"ను నిర్మించడంగూడా గమనించబడింది.

ఇదే ప్రాంతంలో ఇంకోచోట పాకిస్తాన్ సైన్యాలు మధ్యరకం మర తుపాకుల స్థావరాలను నిర్మిస్తున్నట్లుగూడా తెలియవస్తున్నది.

మంగళవారంనాటి సంఘటనలు

మంగళవారంనాడు జరిగిన సంఘటనలలో పాకిస్తానీలచేత చంపబడిన ఇద్దరు భారత్ జవాన్‌ల శవాలు నేడు కన్పించాయి. ఇంకో జవాన్‌నుగూడా పాకిస్తానీలు చంపివుంటారని ముందు అనుకున్నారు గాని, ఇప్పుడు అతనిని వారు బందీగా పట్టుకున్నట్లు తెలియవస్తున్నది.

ఈ సంవత్సరం జనవరినుంచి ఇంతవరకు భారతదేశం, యుద్ధవిరమణ సరిహద్దు సంఘటనలపై 40 దాకా అధిక్షేపణలను అందజేసింది. ఈ అధిక్షేపణలను భారత ప్రభుత్వం సమితి పర్యవేక్షకులు పాక్ అతిక్రమణలను గురించి ఇచ్చిన తీర్పులను ఆధారం చేసుకొని సంపించివుంది.

ఇదేకాలంలో పాక్ ప్రభుత్వం భారత్‌కు 27 అధిక్షేపణలు అందజేసింది.

పత్తివ్యాపారంలో బ్రిటన్ మలేసియాలకుతగాదా

బ్రిటిష్ వస్తువులపై సింగపూర్ ఆంక్ష

క్వాలాలంపూర్, ఆగస్టు 28: పత్తివ్యాపారం విషయంలో తలెత్తిన తీవ్రపరిణామం బ్రిటన్, మలేసియాల స్నేహ సంబంధాలకు ప్రమాదం తెచ్చేదిగా తయారైంది.

మలేసియాలోని బ్రిటన్ హైకమిషనరు బ్రిటన్, మలేసియా సంబంధాలలో పెద్దపేరి ఏర్పడిన నూచనల పట్ల తమ సంతాపాన్ని వెలిబుచ్చారు. బట్టల న్యాయానికి సంబంధించిన తగాదా తాలూకు తాజా పరిణామాలను గురించి ఆయన 'తీవ్రమైన ఆందోళన' వెలిబుచ్చారు.

వ్యాపార తగాదా విషయంలో బ్రిటన్ తగు నిశ్శబ్దంతో ప్రవర్తించటంలేదని మలేసియా ఆర్థికమంత్రి శ్రీ టాన్ సియూసిన్ ఆరోపించారు. కామన్వెల్త్ దేశాలతో జరిపే వ్యాపారం విషయంలో 'విశాల దృక్పథం' చూపించాలని ఆయన వ్యాపార మండలిని కోరారు.

బిస్కట్లనుండి, విద్యుత్ పరికరాలు, గృహోపకర వస్తువులవరకు బ్రిటన్‌లో ఉత్పత్తి అయిన 46 వస్తువులదిగుమతిపై సింగపూర్ ప్రభుత్వం ఆంక్ష విధించింది. దానితో ఒక శతాబ్దంగా బ్రిటన్ సింగపూర్‌తో జరుపుతున్న వ్యాపారం దాదాపు స్తంభించిపోయింది. ఆస్మాత్తుగా ఇటువంటి ఆంక్షను విధించటం 'కామన్వెల్త్ వ్యాపార సంబంధాలకు సంబంధించిన యావత్తు క్షేత్రంలోను అసాధారణమైనది అని బ్రిటన్ ఆరోపించింది.

ఈ దేశంవల్ల వ్యాపారం చేయటం ద్వారా మలేసియా కన్నా బ్రిటనే ఎక్కువ ప్రయోజనాన్ని పొందుతున్నదని మలేసియా అన్నది. సంప్రతింపులు జరుగుతూ ఉండగానే ఎవరి పట్టుకువారే చర్య తీసుకుంటున్న ట్టు పరస్పరం ఒకరి నొకరు ఆరోపించుకుంటున్నారు. సింగపూర్ ప్రధాని శ్రీ లీక్వాన్‌యూ నిన్న పాయింటింగ్ మలేసియా ఉపప్రధాని తున్ అబ్దుల్ రజాక్, తదితర మలేసియా నాయకులతో సమాలోచనలు జరపటానికి క్వాలాంపూర్‌కు బయల్దేరారు.

కేంద్ర ప్రభుత్వం సింగపూర్ వ్యాపారం విషయంలో తీసుకున్న చర్యను పూర్తిగా సమర్థిస్తున్నట్టు నిన్నరాత్రి ఒక అధికార ప్రకటన వెలువడింది.

ఆహారపదార్థాల కొరత నివారణ

—శాసనసభ్యుని సూచన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 27:—దేశంలో ఏర్పడిన ఆహారపదార్థాల కొరత పరిస్థితి దృష్ట్యా రాష్ట్రంలోని 20 జిల్లాల్లోనున్న చెరువు, కాలవగట్లపైన కూరగాయలను, కొబ్బరి మొదలైన ఫల వృక్షాలను పెంచి తద్వారా కూడా ఆహార పరిస్థితిని మెరుగుపరచుటకు రాష్ట్ర ప్రభుత్వము శ్రద్ధ తీసుకోవలసిందిగా శ్రీ పోతుల గున్నయ్య యం. యల్. ఎ. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రికి సమర్పించిన ఒక విజ్ఞాపన పత్రములో దినదినము పెరిగిపోతున్న ఆహార ధరల విషయాన్ని ప్రస్తావిస్తూ వ్యవసాయదార్లకు అధికోత్పత్తికి సకాలములో రసాయనిక ఎరువులను, బుణాలు మొదలైనవాటిని ఇప్పించవలసిందని శ్రీ గున్నయ్య కోరారు. కోళ్ల పెంపకములోను, చిన్న చిన్న నీటివనరులు, కాలవలయందు మత్స్యపెంపకము మొదలైన కార్యక్రమాలలో ప్రభుత్వము ఆయా శాఖల సహకారము ప్రజలకు అందేనిధముగా తగినశ్రద్ధ తీసుకొనవలెననికూడా ఆయన కోరారు.

శ్రీకాకుళము జిల్లాలో చెరువులను మరమ్మతు చేయడానికి రాష్ట్రప్రభుత్వము తీసుకున్న చర్యలపట్ల ఆయన తమహర్షాన్ని వెలిబుచ్చారు.

మొవ్వ సమితిస్థాయి సంఘం నిర్మాణం హైకోర్టులో రిట్

హైదరాబాద్, ఆగస్టు 26: మొవ్వ పంచాయతీసమితి స్థాయిసంఘం నిర్మాణము చెల్లదంటూ కృష్ణాజిల్లా కోసూరు పంచాయతీ, సర్‌పంచ్ శ్రీ గోపాలరావు పెట్టుకున్న రిట్ దరఖాస్తును నేడు హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ పి. జగన్మోహనరెడ్డి శ్రీ ఎ. అయ్యర్‌లతో కూడిన డివిజన్ బెంచి దాఖలు చేసుకున్నారు.

"గవర్నరు సంఘాల నిర్మాణమునకు సంబంధించి కొన్ని నిబంధనలు చేశారు. ఈ సంవత్సరం మార్చి 21 వ వానిని రద్దుచేసి, కొత్తవానిని గెజెట్‌లో ప్రకటించారు. ఈ నిబంధనల వనుసరించి ఆగస్టు 27 న స్థాయిసంఘం ఎన్నికకు కలెక్టరు నోటీసు ఇచ్చివున్నారు. పంచాయతీ సమితులు జిల్లా పరిషత్‌ల చట్టం కజ్జన్ 69 క్రింద చేసిన నిబంధనలు శాసనసభముందు వుంచనిదే అమల్లోకి రావు. అందువలన కొత్త నిబంధనల క్రింద ఎన్నిక జరుగుటకు వీలులేదని" అర్జీదారుడు వాదించారు.

రిట్ దరఖాస్తుపై నిర్ణయానికి లోబడి స్థాయిసంఘం ఎన్నిక వుంటుందని న్యాయమూర్తులు చెప్పారు.

శ్రీయుతులు టి. లక్ష్మయ్య, టి. ధనుర్నాయుడు, టి. పాంచజన్యం అర్జీదారుల్లో పున పాజరయ్యారు.

లె. జనరల్ కుమారమంగళం తనిఖీ

హైదరాబాద్, ఆగస్టు 27: తూర్పు సైనికమండలం సేనాని లె. జనరల్ పి. పి. కుమారమంగళం నిన్న గోల్కొండ ఆర్టిలరీ (భారీ ఆయుధ) కేంద్రాన్ని సందర్శించారు.

దక్షిణ సైనికమండలం బ్రిగేడియర్ ఆర్టిలరీ శ్రీ గులాటీ, ఆర్టిలరీకేంద్రం కమాండెంటు కర్నల్ ఆర్. ఎస్. ఒడియార్‌లు కేంద్రంవద్ద వారికి స్వాగతము చెప్పారు. రిక్రూట్లు శిక్షణపొందుతున్న కవాత్ మైదానమును చూపించారు.

'ఇనాక్యులేషన్' యుద్ధ ప్రదర్శనమును వీక్షించి శ్రీ కుమారమంగళం సైనిక సమస్యలను ఇతర అధికార్లతో చర్చించారు.

కృష్ణవేణి థియేటర్ (ఫోన్: 42151)
(టి. నగర్, బస్ టెర్మినస్ యెదుట)
ప్రొప్రయిటరు స్వంత యాజమాన్యం క్రింద
'ది బిగ్ ఫిషర్‌మన్'
(ఇంగ్లీషులో)
కెలిలికి చెందిన సైమన్ పీటర్ కథ.
రోజూ 3 ఆటలు: మ॥ 3-30; సా॥ 6-15; రాత్రి 9-30 గంటలకు
30-8-64 ఆదివారం ఉ॥ 10 గంటలకు
'సీతారామ కల్యాణం' (తెలుగు)

శ్రీ గిరిజా
నైట్సు: 3,4,5 తరగతులకు (విడివిడిగా) ఇంగ్లీషుతోసహా అన్ని సబ్జక్టులతో (5 వ త. కి "ఉపవాచకము" తో కూడ) రు. 1.00, రు. 1.25, రు. 1.65, 6 వ తరగతి (ఫస్టు ఫారము) తెలుగు, ఉపవాచకములతో రు. 1.05.
"ఇంగ్లీష్ రీడర్సు"
3 వ తరగతి రు. 0-45
4 వ తరగతి రు. 0-66
"ఇంగ్లీష్ కాపీలు"
3 వ తరగతి రు. 0-15
4 వ తరగతి రు. 0-15
"గణిత బోధిని"
1 వ భాగము రు. 0.30.
2 వ భాగము రు. 0.30.
శ్రీ గిరిజా పబ్లికేషన్సు, విజయవాడ

విజయవంతమైన 2 వ వారము
శ్రీ కృష్ణా టాకీస్, మింట్-మద్రాసు-21.
రోజూ 3 ఆటలు మ॥ 2-30, సా॥ 6-15, రాత్రి 9-45 గంటలకు
ప్రసాద్ ఆర్టు పిక్చర్స్
కులగోత్రాలు
నటీనటులు: నాగేశ్వరరావు, కృష్ణకుమారి, రేలంగి, గిరిజ, గుమ్మడి, రమణారెడ్డి, సూర్యకాంతం, పద్మనాభం

చెవుడా?
లేక వినుటకు కష్టపడుచున్నారా?
ప్రపంచ ఖ్యాతివహించిన మా Arphi-Acon హియరింగ్ ఎయిడ్స్ మీకు మళ్ళీ విన్పించేటట్లు చేయగలవు.
వివరములకు వ్రాయండి:
మా సలహాదారుడు మీ ప్రాంతముల పర్యటించబోవుచున్నారు.
ఉచిత వివరములకు అడగండి:
ARPHI INCORPORATED,
15/233, Radnagar, Chrompet, Madras-44.

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, కిర్లోస్కర్ వాడి, జిల్లా సాంగ్లి.

మూడు పరిశీలనలు ఉత్తమ గానుగకు
- తక్కువ ఖర్చుతో ఎక్కువ పని
- వేగమైన పని
- చెరకు నుండి తుది చుక్కవరకు రసమును పిండే సామర్థ్యం.

కిర్లోస్కర్ గానుగలు ఈ పరిశీలనలో నెగ్గినవి కాబట్టి నిపేక్షులైన రైతులు వాటినే ఎన్నుకుంటారు.
విడిభాగములు తక్షణం సిద్ధంగా లభించగలవు.
KIRLOSKAR

ప్రగతి చిహ్నము



ది యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ లి

10 బ్రేబర్న్ రోడ్డు
పూర్తిగా ఏర్ కండిషన్ చేయబడిన
యీ నూత్న భవనాన్ని
నేడు
శ్రీ జి. డి. బిర్లా
ఆవిష్కరించెదరు

లోపలంతటా రకరకాల రంగురంగుల పాలరాతితో క్రొత్తక్రొత్త సమకాలీన డిజైన్లతోడి యీ యునైటెడ్ కమర్షియల్ బ్యాంకు నూత్న భవనం, గత 21 ఏండ్లుగా యీ బ్యాంకు సాధించిన పురోగతికి ప్రతిబింబము. అనగా దేశ పురోగతితోబాటు పురోగమిస్తున్న బ్యాంకింగ్ పరిశ్రమ ఉజ్వల భవిష్యత్తుకు ఓ మైలురాయి.
నేడు యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ లక్ష్యం "సేవ మరియు భద్రత" అయినందుననే అది ప్రథమ శ్రేణిలో వుంది.
అనేక రంగాలలో అగ్రగణ్యులై ప్రజాభిమానాన్ని చూరగొని భావి భారత భాగోన్నతికి తోడ్పడుతోంది.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu. Phone: Madras: 22244 & 21747; Hyderabad: 42703.